నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
9 ఆగస్టు 2026

# గ్రామాలలో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఉచిత వైద్య సేవలు

### బాలవికాస సేవలు అభినందనీయం

### సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి.. వల్బాపూర్ లో ఉచిత వైద్య శిబిరం






**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం)**
వీణవంక మండలం వల్బాపూర్ గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్య అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల యువతలో ఊబకాయం పెరుగుతోందని, బరువును నియంత్రించుకోవడం ముఖ్యమని తెలిపారు. ఆదిత్య ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థ సహకారంతో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆదిత్య, అమృత ఆసుపత్రుల ఆధ్వర్యంలో గతంలో అనేక వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత పరీక్షలు, మందులు అందించామని, భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. తమ స్వగ్రామమైన వల్బాపూర్ ప్రజలకు ఆసుపత్రిలో ఉచిత ఓపీ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ఇంటిని ఆరోగ్యానికి తొలి కేంద్రంగా మార్చాలని సూచించారు. బాలవికాస కార్యక్రమాలు నిర్వహిస్తున్న 14 సెంటర్ల పరిధి లోని 180 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఆయా సెంటర్ల పరిధిలోని దాతల సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి, కరోబార్ రాజశేఖర్, పాలకవర్గ సభ్యులు, ఆదిత్య ఆసుపత్రి పీఆర్వోలు రఫిక్, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్‌రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, అనూష, శృతి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అల్లుడి వేధింపులు భరించలేక మామ ఆత్మహత్య

### అల్లుడి వేధింపులు భరించలేక మామ ఆత్మహత్య

**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం)**
తన కూతురు సుఖసంతోషాలతో ఉండాలని అత్తింటి వారు అడిగిన కట్న కానుకలతో కూతురి వివాహం చేసినప్పటికీ అదనపు కట్నం కావాలని అల్లుడు వేధింపులకు గురి చేయడంతో ఆ బాధ భరించలేక ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన రామిడి సంజీవరెడ్డి (50) అనే వ్యక్తి తన కూతురు రజితను అదే గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ తో గత 14 సంవత్సరాల క్రితం వివాహం జరిపించాడు. కట్నం గా ఒక ఎకరం 20 గుంటల భూమితో పాటు బంగారం కూడా ఇచ్చాడు. కొన్ని సంవత్సరాల తరువాత అల్లుడు శ్రావణ్ కుమార్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తన కూతురు రజిత ను మానసికంగా శారీరకంగా హింసించడమే కాకుండా అదనపు కట్నం తేవాలని వేధింపులకు గురిచేశాడు. గత కొద్ది రోజుల క్రితం ఇదే విషయం పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడి తన కూతురిని కాపురానికి తీసుకువెళ్లాలని ప్రాధేయ పడినప్పటికీ పట్టించుకోలేదు. దీంతో తన కూతురు జీవితం అల్లుడు వల్ల నాశనం అవుతుందని భావించి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కి తరలించారు. ఈ క్రమంలో శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు తన భర్త మృతికి కారణమైన శ్రావణ్ కుమార్ మణెమ్మ మల్లారెడ్డి లపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య వెంకటమ్మ వీణవంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం)**
రైతు , సీఐటీయూ, వ్యవసాయ కార్మిక,సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 10న కరీంనగర్‌లో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కమిటీ కార్యదర్శి జక్కుల రమేష్ కోరారు. ఈ సందర్భంగా శనివారం వారు మీడియాతోమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విద్యుత్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, కార్మికులు ఉపాధి భద్రత కోల్పోతున్నారని, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న కరీంనగర్‌లో జరిగే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక పంపాలని అయన పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రత్యక్షంగా పోరాటాలలో పాల్గొంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, రావుల ఓదెలు, కోక్కర్ల మహేష్, సారయ్య,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నిధులతో అభివృద్ధి.. బీజేపీ ప్రచారం

### కరీంనగర్‌కు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలి సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్, ఆగస్టు8(నినాదం )**
కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి కింద రూ.50 కోట్ల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుందని, ఇందులో కేంద్రం వాటా లేదని తెలిపారు. పట్టణ సవాల్ నిధి కింద కరీంనగర్‌కు మంజూరైన రూ.840 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.210 కోట్లు, గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి సంస్థ రుణం కింద మరో రూ.420 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. కేంద్రం 25 శాతం వాటాగా రూ.210 కోట్లు మాత్రమే ఇస్తుందని పేర్కొన్నారు.స్మార్ట్ సిటీ మిగిలిన పనులకు అవసరమైన రూ.140 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.70 కోట్లు సమకూర్చిందని, కేంద్రం తన వాటా రూ.70 కోట్లు విడుదల చేయలేదని ఆరోపించారు. ఈ అంశాలపై బండి సంజయ్ చర్చకు సిద్ధమా అని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు. సంబంధిత నిధుల మార్గదర్శకాల ప్రతులను ఆయనకు పోస్టు ద్వారా పంపిస్తానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కేంద్రం నుంచి కరీంనగర్‌కు మరిన్ని నిధులు తీసుకురావాలని, ముఖ్యంగా యువత, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ప్రాజెక్టులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, జగన్ రెడ్డి, నాయకులు పిట్టల రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రకళలో ప్రతిభ చాటుతున్న సనా






**కోదాడ,ఆగస్టు 8(నినాదం):**
అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి సనా చిన్న వయసులోనే చిత్రకళలో ప్రతిభను కనబరుస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటోంది. వివిధ అంశాలపై తన ఊహాశక్తికి పదునుపెట్టి సృజనాత్మకంగా చిత్రాలను స్వయంగా రూపొందిస్తోంది. ప్రకృతి దృశ్యాలు, సామాజిక అంశాలతో పాటు పలు రకాల చిత్రాలను అద్భుతంగా చిత్రిస్తూ తనలోని కళా నైపుణ్యాన్ని చాటుకుంటోంది. సనా రూపొందించిన చిత్రాలు చూపరులను ఆకట్టుకుంటూ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. చిన్న వయసులోనే చిత్రకళపై ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేస్తుండటంపై గ్రామస్తులు అభినందిస్తున్నారు.

**ప్రోత్సాహం అందిస్తే ఉత్తమ ప్రతిభ కనబరిస్తా..**
సనా మాట్లాడుతూ:......"చిత్రకళపై నాకు ఎంతో ఆసక్తి ఉంది. వివిధ అంశాలపై కొత్తగా చిత్రాలు గీయడం నాకు చాలా ఇష్టం. మరింత మెరుగ్గా చిత్రాలు గీయడానికి నిపుణుల శిక్షణ, ప్రభుత్వం, కళా సంస్థల ప్రోత్సాహం లభిస్తే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేస్తాను" అని తెలిపింది.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

### బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జే కే

**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం)**
ప్రైవేట్ పాఠశాలలు తమ ఫీజుల వివరాలను తప్పనిసరిగా బహిరంగంగా ప్రకటించే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జేకే ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలపై బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం కొనసాగిస్తున్న నిరంతర పోరాటాలు, ప్రజాస్వామ్య బద్ధమైన శాంతియుత ఉద్యమాల ఫలితంగా ఫీజుల పారదర్శకత దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తొలి అడుగుగా భావిస్తున్నామని వారు తెలిపారు.



ఫీజుల వివరాలను ప్రదర్శించడం మాత్రమే సరిపోదని, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచకుండా ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్య కోసం భరించలేని స్థాయిలో ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితిని నివారించేందుకు తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక "ఫీజుల నియంత్రణ క్రమబద్ధీకరణ బిల్లు" ప్రవేశపెట్టాలని కోరారు. విద్య హక్కు, వ్యాపారం కాదు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారాన్ని మోపడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్లలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణకు సంబంధించి చేస్తున్న సూచనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అసెంబ్లీలో బలమైన చట్టాన్ని తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం మరింత ముందుకు రావాలని కోరారు.విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చే వరకు, అధిక ఫీజుల భారం తగ్గే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

# హెచ్ఐవీపై అపోహలు వీడాలి.. వాస్తవాలు తెలుసుకోవాలి

### వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**అశ్వాపురం, ఆగస్టు 8(నినాదం):**
హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం లింక్ వర్కర్ రాణి అన్నారు. శనివారం అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలో వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లింక్ వర్కర్ రాణి మాట్లాడుతూ హెచ్ఐవీ ప్రధానంగా అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు లేదా సిరంజీల వినియోగం, కలుషితమైన రక్త మార్పిడి, హెచ్ఐవీతో జీవిస్తున్న తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే అవకాశాలు ఉంటాయని వివరించారు. హెచ్ఐవీపై అపోహలు, అనవసర భయాలు వీడి, వ్యాధి వ్యాప్తికి సంబంధించిన వాస్తవాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని, వారిని చిన్నచూపు చూడకుండా మానవతా దృక్పథంతో ఆదరించాలని ఆమె కోరారు. హెచ్ఐవీపై సరైన అవగాహన కల్పించడం ద్వారా అపోహలను తొలగించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగ్గారం గ్రామ సర్పంచ్ సున్నం తిరుపతమ్మ, ఏఎన్ఎం వెంకట నరసమ్మ, ఆశా వర్కర్ జానకి తో పాటు గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# సెలవు రోజునా 'క్లాసుల' దందా!

### ఓ ప్రైవేట్ కళాశాల వద్ద ఉద్రిక్తత.. ఏబీవీపీ ఆందోళన

### కళాశాల యాజమాన్యం–విద్యార్థుల మధ్య తోపులాట.. పోలీస్ స్టేషన్‌కు చేరిన వివాదం





**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 8 (నినాదం):**
ప్రభుత్వ సెలవులను సైతం లెక్కచేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు తరగతులు నిర్వహిస్తున్నాయంటూ ఏబీవీపీ శనివారం చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ప్రత్యేక సెలవు రోజున తరగతులు నిర్వహించడంపై ప్రశ్నించేందుకు వెళ్లిన ఏబీవీపీ విద్యార్థులు, కళాశాల నిర్వాహకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని తోపులాటకు దారితీసింది. ప్రభుత్వం ప్రకటించిన సెలవు రోజుల్లో విద్యార్థులను కళాశాలకు రప్పించి తరగతులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని ఆరోపిస్తూ ఏబీవీపీ నాయకులు ముందుగా కళాశాల యాజమాన్యాన్ని కలిసి వివరణ కోరేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తమను దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. దీంతో వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి అనంతరం కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. 'చదువు పేరుతో ఒత్తిడి.. సెలవు రోజుల్లోనూ క్లాసులా?' అంటూ కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులపై అధిక ఒత్తిడి పెంచుతూ, విద్యను వ్యాపారంగా మార్చి సెలవు రోజులను సైతం వదలకుండా తరగతులు నిర్వహించడం దారుణమని ఏబీవీపీ నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం, విద్యాశాఖ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కళాశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులను ప్రశ్నించినందుకు వారిపైనే దాడులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. ఆ ప్రైవేట్ కళాశాల యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళన నేపథ్యంలో సమాచారం అందుకున్న పోలీసులు కళాశాల వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. తోపులాటకు దారితీసిన పరిస్థితులు, ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో కళాశాల పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# పారమిత హెరిటేజ్ స్కూల్‌లో విద్యార్థి మంత్రివర్గ ఎన్నికలు

### ఇ-బ్యాలెట్ విధానంలో ఓటు హక్కు వినియోగించిన విద్యార్థులు




**కరీంనగర్, ఆగస్టు 8(నినాదం)**
కొత్తపల్లి మండలం పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం విద్యార్థి మంత్రివర్గ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఈ ఎన్నికలు నిర్వహించారు.ప్రధాన విద్యార్థి నాయకుడు, ప్రధాన విద్యార్థి నాయకురాలితో పాటు క్రీడలు, క్రమశిక్షణ, సాంస్కృతిక విభాగాల నాయకులు, ఉపనాయకులను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇ–బ్యాలెట్ విధానంలో ఓటు వేసి ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, అధ్యక్ష అధికారులు వంటి బాధ్యతలను నిర్వహించడం విశేషం. విద్యార్థులు ఉత్సాహంగా, క్రమశిక్షణతో ఎన్నికల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ తంగేళ్ల ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సుగాటి కోటేశ్వర్‌రావు, విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద్‌రావు హాజరయ్యారు. అభ్యర్థులతో మాట్లాడి ఎన్నికలకు వారి సన్నద్ధత, సాధారణ ఎన్నికలపై అవగాహనను తెలుసుకున్నారు. నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఓటుకు సమాజంలో ఎంతో విలువ, ప్రాధాన్యత ఉందని, నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులని అన్నారు. చిన్న వయస్సులోనే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం ద్వారా మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్‌రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
9 ఆగస్టు
2026


## మచ్చలేని నాయకత్వం : నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం

**అందరిని కలుపుకుపోయే**
**అజాతశత్రువుగా ప్రత్యేక గుర్తింపు..**
**క్షేత్రస్థాయిలో బలమైన అనుచరగణం,**
**ప్రజాదరణ...**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**వెన్నంటి నడిచే నమ్మకమైన సేనాని..**
**దశాబ్దాల కష్టానికి ప్రతిఫలంగా నామినేటెడ్ పదవి**
**ఖాయం అంటున్న మన్నెం అభిమానులు**





**దమ్మపేట, ఆగస్టు 8(నినాదం):** మండల రాజకీయ యవనికపై తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, వివాదరహితుడు మన్నెం అ-ప్పారావు రాజకీయ ప్రస్థానం స్ఫూర్తిదాయకం. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా నాలుగు దశాబ్దాలుగా ఆయన సాగించిన ప్రయాణం అసాధారణమైనది. రెండు పర్యాయాలు ప్రజాప్రతినిధిగా విజయం సాధించి, ప్రజల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ కలిగిన నాయకుడిగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత నమ్మకమైన ప్రధాన అనుచరుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ప్రతిష్టాత్మక నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్న నేపథ్యంలో, మన్నెం అప్పారావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. దశాబ్దాలుగా పార్టీ కోసం, ప్రజా సేవ కోసం అంకిత భావంతో పనిచేసిన ఆయన సీనియార్టీకి ఈసారి తగిన గుర్తింపు లభిస్తుందని దమ్మపేట మండల కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు అత్యంత ఆశావహ దృక్పథంతో ఎదురుచూస్తున్నారు.

**అందరిని కలుపుకుపోయే అజాతశత్రువుగా ప్రత్యేక గుర్తింపు**

దమ్మపేట మండల రాజకీయాల్లో 1980వ దశకం నుంచే మన్నెం పేరు మార్మోగిపోతోంది. ఇక్కడ ఆయన పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. అందరికీ సుపరిచితుడైన ఆదర్శ రైతుగా, నిబద్ధత గల రాజకీయ నాయకుడిగా ఆయన ఎదిగారు. నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ కార్యకర్తల పాలిట "తలలో నాలుకలా" మారారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఎన్నడూ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా, అవినీతి మచ్చ లేకుండా క్లీన్ ఇమేజ్‌తో మండలంలో అజాతశత్రువుగా పేరు సంపాదించుకోవడం ఆయన ప్రత్యేకత.

**తుమ్మల వెన్నంటి నిలిచిన విశ్వాసపాత్రుడు:**

మన్నెం అప్పారావు కేవలం ఒక స్థానిక నాయకుడు మాత్రమే కాదు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత నమ్మకస్తుడు, చిరకాల మిత్రుడు. దశాబ్దాలుగా తుమ్మల రాజకీయ ప్రస్థానంలో అ-ప్పారావు ఒక కీలక స్తంభంలా నిలిచారు. తుమ్మల అప్పగించిన ప్రతి బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. తుమ్మల వెన్నంటి ఉంటూ నియోజకవర్గ అభివృద్ధిలో, పార్టీ బలోపేతంలో అప్పారావు పోషించిన పాత్ర అ-నన్యసామాన్యం. ఈ సుదీర్ఘ అనుబంధం, విశ్వసనీయత రానున్న నామినేటెడ్ పదవుల ఎంపికలో ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.

**క్షేత్రస్థాయిలో బలమైన ప్రజాదరణ**

**నామినేటెడ్ పదవికి అన్ని విధాల అర్హుడు**

కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగు ఐదు రోజుల్లో నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్న తరుణంలో, మన్నెం అప్పారావు లాంటి సీనియర్, కష్టపడే నాయకుడికి ఖచ్చితంగా పదవి దక్కాలని దమ్మపేట మండల పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో కోరుతున్నాయి. సీనియారిటీ, ప్రజాదరణ, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం వంటి అన్ని కోణాల్లో పరిశీలిస్తే నామినేటెడ్ పదవికి అప్పారావు అన్ని విధాలా అర్హుడని మండల కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల ఆయన నిరంతర రాజకీయ సేవలకు గుర్తింపుగా అధిష్టానం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకుని ఆయనకు సముచిత స్థానం కల్పించాలని మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు మరియు ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పదోన్నతి పొందిన రమాదేవికి సన్మానం



**తిరుమలాయపాలెం, ఆగస్టు8 (నినాదం) :** ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన బొడ్డు రమాదేవికి సన్మానం మండలంలో కానిస్టేబుల్ స్థాయి నుంచి పోలీస్ శాఖలో విధులునిర్వహిస్తూ, తన కర్తవ్యాన్ని అంకిత భావంతో నిర్వర్తిస్తూ మండల ప్రజలతో మమేకమై ప్రజల మన్ననలు పొందిన బొడ్డు రమాదేవి ఏ ఎస్ ఐ గా పదోన్నతి లభించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి తన వృత్తిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరుతో అంచెలంచెలుగా ఎదిగి ఏ ఎస్ ఐ స్థాయికిచేరుకోవడం అభినందనీయమని మండల ప్రజలు పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక మహిళగా పోలీస్ శాఖలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ఈ స్థాయికి చేరుకోవడం మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు బొడ్డు రమాదేవి ని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, పోలీస్ శాఖలో తన విధులను బాధ్యతగా. నిర్వహించినందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. పదోన్నతి పొందిన అనంతరం కూడా అదే నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మండల ప్రజలు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, పోలీస్ శాఖలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై.. విధుల్లో నిబద్ధతతో ముందుకు సాగిన వారికి పదోన్నతి కేవలం ఉద్యోగంలో ఎదుగుదల మాత్రమే కాదు.. వారి కృషికి లభించిన గౌరవం అని మండల ప్రజలు పేర్కొన్నారు. బొడ్డు రమాదేవి పదోన్నతి మండలానికి గర్వకారణమని, ఆమె సేవలు భవిష్యత్తులో కూడా మండల ప్రజలకు అందాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు,,పోలేపొంగు వెంకటేశ్వర్లు, గంట కృష్ణ, గుగ్గిళ్ల అశోక్, చింతిరాల నాగభూషణం,కొమ్ము పూలే, చుంచు వెంకటేశ్వర్లు, కొమ్ము నితీష్,జినక రమేష్ పల్లెల పెద్ద రాములు, గంట వీరయ్య, రాంబాబు, వీరేష బచ్చలకూరి రాములు,తదితరులు పాల్గొన్నారు..

## అజాగ్రత్త, నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు: ఎస్పీ



**మునగాల, ఆగస్టు 8 (నినాదం):** అజాగ్రత్త, నిర్లక్ష్యంతోనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ముకుందాపురం సమీపంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రి, కుమారుడు మృతి చెందిన నేపథ్యంలో శనివారం ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాధవరం, మొద్దులచెరువు స్టేజి, మునగాల, ముకుందాపురం, ఆకుపాముల వద్ద ఉన్న బ్లాక్‌స్పాట్లను పరిశీలించి లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. జాతీయ రహదారి వెంట గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువులను రోడ్లపైకి వదలరాదని, వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని కోరారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకూడదని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ఎం. సంజీవరెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా బైక్ దొంగల ముఠా అరెస్ట్

**ఐదుగురు నిందితులు అదుపులో.. 4 మోటార్‌సైకిళ్లు స్వాధీనం**



**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 8(నినాదం ):** అంతర్‌జిల్లా స్థాయి లో మోటార్‌సైకిళ్లను దొంగిలిస్తున్న ముఠాను కామారెడ్డి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, దొంగిలించిన మూడు బైక్‌లతో పాటు నేరాలకు ఉపయోగించిన మరో బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సదాశివనగర్‌కు చెందిన హనుమంత్‌రాజు బజాజ్ పల్సర్ బైక్‌ను జూలై 24న ఇంటి ముందు పార్క్ చేయగా చోరీకి గురైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్‌చంద్ర ఐపీఎస్ ఆదేశాలతో ప్రత్యేక బృందాల ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో షేక్ ఇమ్రాన్, అద్నాన్ ఖాన్, సయ్యద్ జుబేర్, షేక్ అయాన్, సచిన్ విశ్వనాథ్ ఖండేవాల్ కలిసి ముఠాగా ఏర్పడి హోటళ్లు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్ల వద్ద పార్క్ చేసిన బైక్‌లను గుర్తించి చోరీ చేస్తున్నట్లు తేలింది. దొంగిలించిన వాహనాలకు నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చి వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆగస్టు 8న పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ బ్రిడ్జి వద్ద నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు బజాజ్ పల్సర్ బైక్‌లు, నేరాలకు ఉపయోగించిన టీవీఎస్ రైడర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సదాశివనగర్ సీఐ బి. సంతోష్‌కుమార్, ఎస్ఐ పుష్పరాజ్, పోలీసు సిబ్బంది, సీసీఎస్ బృందాన్ని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్‌చంద్ర అభినందించారు.

## తీజ్ – బంజారా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

ఉదావత్ లచ్చిరాం







**మునుగోడు, ఆగస్టు 8 (నినాదం):** బంజారా సమాజం తరతరాలుగా జరుపుకుంటూ వస్తున్న ముఖ్యమైన పండుగల్లో తీజ్ పండుగ ఒకటి అని ఉదావత్ లచ్చిరాం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తీజ్ పండుగలో బంజారా జీవన విధానం, ప్రకృతితో మనకున్న అనుబంధం, మన ఆచారాలు, సంప్రదాయాలు, మహిళల పాత్ర, సమాజంలోని ఐక్యత కనిపిస్తాయని అందుకే తీజ్ పండుగ అంటే బంజారాలకు ఎంతో ప్రత్యేకమైనదని, ఇష్టమైనదని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా బంజారా యువతులు భక్తిశ్రద్ధలతో గోధుమ విత్తనాలను నాటి, వాటిని మొలకెత్తిస్తారు. ఆ మొలకలను ఎంతో జాగ్రత్తగా పెంచి, పూజలు నిర్వహిస్తారు. పంటలు బాగా పండాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాల తో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ తీజ్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. తీజ్ పండుగలో బంజారా మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బంజారా ఆభరణాలు వేసుకుని, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. తీజ్ పాటలతో మన జీవన విధానం, కుటుంబ బంధాలు, ప్రేమ, ప్రకృతి పట్ల మనకున్న గౌరవం కండ్లకు కొట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ఈ వేడుకల ద్వారా మహిళల్లో ఉన్న కళా నైపుణ్యం, సృజనాత్మకత బయటకు వస్తాయని ఆయన తెలిపారు. అందరూ ఒకచోట చేరి ఆనందంగా పండుగ జరుపుకోవడం వల్ల ఒకరితో ఒకరికి పరిచయాలు పెరగడంతో పాటు, బంధాలు కూడా బలపడతాయని గుర్తు చేశారు. బంజారా సమాజానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. తీజ్ పండు గలో విత్తనాలను నాటి, వాటిని మొలకెత్తించడం కూడా ప్రకృతితో మనకున్న బంధానికి ఒక ఉదాహరణ అని, ఒక చిన్న విత్తనం మొలకెత్తి, మొక్కగా ఎదిగి, చివరకు పంటగా మారే విధానాన్ని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ కాలుష్యం పెరుగుతోంది. చెట్లు నరికివేయడం, నీటి కొరత వంటి సమస్యలు కూడా మన ముందున్నాయి. ఇలాంటి సమయంలో తీజ్ పండుగ మనకు ప్రకృతిని ప్రేమించాలి, చెట్లను కాపాడాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి అనే మంచి సందేశాన్ని ఇస్తుందని తెలియజేశారు. పండుగలో బంజారా సమాజంలోని ఐక్యత స్పష్టంగా కనిపిస్తుంది. తండాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఉన్న బంజారా కుటుం బాలు ఒకచోట చేరి ఈ పండుగను జరుపుకుంటు న్నారు. పెద్దలు తమకు తెలిసిన ఆచారాలను, సంప్రదాయాలను యువతకు చెబుతు న్నారు. దీంతో మన సంస్కృతి ఒక తరం నుంచి మరో తరానికి చేరుతోం ది. ఈ రోజుల్లో ఆధునిక జీవన విధానం పెరగడంతో కొన్ని సంప్రదా యాలు క్రమంగా కనుమరుగవుతున్నా యి. ఇలాంటి సమయంలో మన పండుగలను, మన ఆచారాలను కాపాడుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉంది. మన సంస్కృతిని కాపాడుకోవడం అంటే మన మూలాలను, మన అస్తిత్వాన్ని కాపాడు కోవడం అని,గతంలో తీజ్ పండుగ వేడుకలు ఎక్కువగా బంజారా తండాల్లోనే జరిగేవి. ఇప్పుడు పరిస్థితి మారింది. ఉద్యోగాల కోసం, వ్యాపారాల కోసం, విద్య కోసం, బ్రతుకుతెరువు కోసం అనేక బంజారా కుటుంబాలు పట్టణాలు, నగరాలకు వెళ్లి స్థిరపడ్డారు. అయితే ఎక్కడికి వెళ్లినా తమ సంస్కృతిని మాత్రం మరచిపోవడం లేదు. పట్టణాలు, నగరాల్లో ఉన్న బంజారా కుటుంబాలు కూడా ఒకచోట చేరి తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడ ఉన్నా మనం బంజారాలమే. మన పండుగలు, మన పాటలు, మన ఆచారాలు, మన సంప్రదాయాలే మన ప్రత్యేకత. అందుకే తీజ్ పండుగను మనమంతా కలిసి జరుపుకోవాలి. మన పిల్లలకు తీజ్ పండుగ గొప్పతనాన్ని తెలియజేయాలి. మన సంస్కృతిని భావితరాలకు అందించాలని,తీజ్ పండుగ కేవలం ఒక పండుగ కాదు. ఇది మన బంజారా సంస్కృతికి గుర్తు,కాబట్టి ప్రతి సంవత్సరం తీజ్ పండుగను మరింత ఘనంగా నిర్వహిస్తూ, మన పిల్లలకు మన సంస్కృతి గురించి తెలియజేద్దాం. మన సంస్కృతిని మనమే కాపాడుకుందాం. మన ఐక్యతను మరింత బలపరుచుకుందాం. తీజ్ పండుగ మన సంస్కృతికి జీవనాడి.. ప్రకృతి ఆరాధనకు ప్రతీక.. బంజారా ఐక్యతకు బలమైన వేదికని, లంబాడీల ఐక్యవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం అన్నారు.

## కార్మికుల బతుకులు మారేదెప్పుడు

**హక్కులు హరించొద్దు... కనీస వేతనాలు అమలు చేయాలి...**
**ఆగస్టు 20న సుల్తానాబాద్ లో కార్మిక మహాగర్జన..**
**ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలి :**
**జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్..**



**సుల్తానాబాద్, ఆగస్టు 08 (నినాదం):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికుల హక్కులు, కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని ఏఐటీ యూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ ఆవేద న వ్యక్తం చేశారు. ఆగస్టు 20న సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించను న్న ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాస భల విజయవంతం కోసం మధ్యాహ్న భోజన వ ర్కర్స్ మండల సమావేశం తోడేటి లావణ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, ప్రజా ప్రతిని ధులు మారినా కార్మికుల బతుకుల్లో మాత్రం మా ర్పు రావడం లేదన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులతో పాటు హమాలీలు, అంగన్‌వా డీ, ఆశా, ఏఎన్ఎం, కాంట్రాక్టు కార్మికులు, స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని పే ర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం భవి ష్యత్‌లో చేపట్టాల్సిన పోరాటాలకు మహాసభలో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జాతీ య, రాష్ట్రస్థాయి యూనియన్ నాయకులు మ హా సభకు హాజరుకానున్న నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం. సునీత, జె. రచన, చంద్రకళ, మల్లేశ్వరి, ఆవునూరి స్వరూప, వేణు, గౌతమ్, ముండయ్య, పూసల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అండగా నిలచిన పోలీసులు ఆత్మవిశ్వాసం నింపిన ట్రై సైకిల్

దాతల సహకారంతో ట్రై సైకిల్ అందజేసిన ఎస్ఐ నరేష్



**హుజూర్‌నగర్, ఆగస్టు 8(నినాదం ):** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ హుజూర్‌నగర్ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదంలో ట్రై సైకిల్‌ను కోల్పోయి ఇబ్బందులు పడుతున్న తిలక్‌నగర్ కాలనీకి చెందిన వికలాంగుడు ఇందిరాల పిచ్చయ్యకు దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను అందజేసి పోలీసులంటే కేవలం రక్షణ మాత్రమే కాదు.. ఆపన్నులకు అండగా నిలిచే మానవత్వానికి ప్రతీకలని నిరూపించారు. గత నెలలో పిచ్చయ్య తన ఇంటి బయట ట్రై సైకిల్‌ను పార్కింగ్ చేయగా, గుర్తుతెలియని వ్యక్తి వాహనంతో ఢీకొట్టడంతో అది తీవ్రంగా దెబ్బతిని పూర్తిగా వినియోగానికి పనికిరాకుండా పోయింది. దీంతో బయటకు వెళ్లేందుకు, తన రోజువారీ అవసరాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పిచ్చయ్య పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించారు. ట్రై సైకిల్ లేకపోవడంతో పిచ్చయ్య ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, అతనికి నూతన ట్రై సైకిల్‌ను అందించేందుకు దాతల సహకారం తీసుకున్నారు. వారి సహకారంతో సమకూర్చిన ట్రై సైకిల్‌ను శనివారం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా పిచ్చయ్యకు అందజేశారు. నూతన ట్రై సైకిల్ అందడంతో పిచ్చయ్య ఆనందం వ్యక్తం చేశారు. తన ఇబ్బందులను గుర్తించి స్పందించిన పోలీసులకు, సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రజల భద్రతతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం కూడా పోలీస్ శాఖ బాధ్యతలో భాగమేనని అన్నారు. పిచ్చయ్య పరిస్థితిని తెలుసుకుని దాతల సహకారంతో ట్రై సైకిల్ అందించడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ టూ టౌన్ ఎస్ఐ హనుమాన్ నాయక్, ఏఎస్ఐ బలరాం రెడ్డి, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'చలో పరకాల'.. కళాకారుల జిల్లా స్థాయి సదస్సు

**సకల కళల జేఏసీ సమావేశాన్ని విజయవంతం చేయాలి**
**రాష్ట్ర కన్వీనర్ వలస సుభాష్ చంద్రబోస్**



**భీమదేవరపల్లి, ఆగస్టు 8 (నినాదం):** తెలంగాణ జానపద కళల పరిరక్షణ, కళాకారుల సంక్షేమం కోసం సకల కళల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పరకాలలో హనుమకొండ జిల్లా స్థాయి కళాకారుల సదస్సు నిర్వహించనున్నట్లు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ముల్కనూరుకు వచ్చిన సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పరకాలలోని ఎఫ్‌జే ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సదస్సుకు జిల్లా వ్యాప్తంగా సకల కళాకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం శుభపరిణామమని, ఇందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి సదస్సు ద్వారా కృతజ్ఞతలు తెలియజేయనున్నట్లు చెప్పారు. సదస్సులో కళా ప్రదర్శనలు ఇచ్చే కళాకారులను సర్టిఫికెట్లు, సన్మానాలతో ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. అలాగే హనుమకొండ జిల్లా సకల కళల జేఏసీ నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. జానపద కళల పరిరక్షణకు ప్రత్యేక సంస్థలు అవసరం తెలంగాణలో అనేక రకాల జానపద కళారూపాలు, వేలాది మంది కళాకారులు ఉన్నప్పటికీ, వారి సంక్షేమం, కళల పరిరక్షణకు ప్రత్యేకంగా తెలంగాణ జానపద అకాడమీ లేదా జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయకపోవడం ఆందోళనకరమని సుభాష్ చంద్రబోస్ అన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను కాపాడటంతో పాటు కళాకారులకు జీవనోపాధి భరోసా కల్పించేందుకు తెలంగాణ జానపద అకాడమీ, తెలంగాణ జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
జానపద కళలు, కళాకారుల సమస్యలపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు జిల్లా కళాకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
9 ఆగస్టు
2026


# సింగరేణి సంస్థ బలోపేతానికి యువశక్తి అవసరం

**కార్మిక హక్కులు,ప్రయోజనాలకై పోరాటం కొనసాగాలి**

**ఆర్జీ-2 ఏరియా సింగరేణి యువ కార్మికుల సమ్మేళనంలో..**

**టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**




**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 08 (నినాదం):** సింగరేణి సంస్థ బలోపేతానికి యువ కార్మికులే కీలకమని, కార్మిక హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. స్థానిక సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో రామగుండం రీజియన్-2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సింగరేణి యువ కార్మికుల సమ్మేళనానికి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తితో కాళీ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువ కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మేళనానికి హాజరు కావడం సంతోషకరమన్నారు. సింగరేణి భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, సంస్థను కాపాడుకోవడంలో యువ కార్మికులు ముందుండాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ అధికారంలో ఉన్న సమయంలో 20 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు 60కి పైగా కార్మిక హక్కులను సాధించామని తెలిపారు. కోల్ ఇండియాలో కూడా లేని సుమారు 20 హక్కులను సింగరేణి కార్మికులకు సాధించామని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లుగా జాతీయ, ప్రాతినిధ్య సంఘాలు కార్మిక హక్కుల పరిరక్షణలో విఫలమవుతున్నాయని విమర్శించారు. వేజ్‌బోర్డు గడువు ముగిసి నెల రోజులు దాటినా కమిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. గత ఒప్పందాల్లో కార్మికులకు నష్టం కలిగించే అంశాలకు జాతీయ సంఘాలు అంగీకరించాయని ఆరోపించారు. ఈసారి కార్మిక ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ మెరుగైన వేజ్‌బోర్డు ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా సీనియర్ కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల కాలపరిమితి మరో నెలలో ముగియనున్న నేపథ్యంలో, తమ పదవీకాలంలో కార్మికులకు సాధించిన హక్కులు ఏమిటో ఆయా సంఘాలు వెల్లడించాలని ప్రశ్నించారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణపై సరైన అవగాహన లేకుండా వత్తాసు పలకడం సరికాదని రాజిరెడ్డి విమర్శించారు. సింగరేణి పరిరక్షణకు యువ కార్మికులు చైతన్యంతో, ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా టీబీజీకేఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు ప్రభాకర్ రెడ్డి,చెపూరి సతీష్,ఐ.సత్యం, చల్లా రవీందర్ రెడ్డి,బేతి చంద్రయ్య, దాసం సరెందర్, పి. హరి ప్రసాద్, అనిల్ రెడ్డి, బొద్దు రమేష్, మామిడి తిరుపతి, వెంకటేష్, బేతి రవితేజ, దాసరి శ్రీనివాస్, కార్క శ్రీనివాస్, మార్క నరేష్, బురికి రమేష్, కన్నె రవి, శ్రీనివాస్, చంద్రశేఖర్, చౌడ శ్రీనివాస్, గెల్లు సదయ్య, రెండ్ల కుమార్, రాజేశం, పల్లె నాగరాజు, రాము, నల్ల మహేందర్, రౌతు రాజు, కమలాకర్ లతో పాటు ఏరియా లో వివిధ గనుల,విభాగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో అడుగులు.. దుర్గమ్మ సేవలో మమేకం

**సేవకు తరలిన శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి మహిళలు**



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 8 (నినాదం):** భక్తి భావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతూ యైటింక్లయిన్ కాలనీకి చెందిన శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి మహిళలు విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తరలివెళ్లారు. అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో సేవలందించేందుకు మహిళలు ఉత్సాహంగా బయలుదేరారు. ఈ సందర్భంగా సమితి మహిళలు మాట్లాడుతూ.. దైవ సేవ చేయడం తమకు లభించిన అదృష్టంగా భావిస్తున్నామని, అమ్మవారి సన్నిధిలో సేవలందించడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నామని తెలిపారు. భక్తులకు అవసరమైన సేవలు అందించడంతో పాటు ఆలయ పరిసరాల్లో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. భక్తి, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి మహిళలు తెలిపారు.

## లక్ష్మణ్ చందాలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**లక్ష్మణ్ చందా, ఆగస్టు 8 ( నినాదం):** అనారోగ్యం బాధపడుతున్న రాచపూర్ సర్పంచ్ బూసి మహేష్, పీచర గ్రామానికి చెందిన మల్లెల నర్సయ్య,తిప్పని రాజేశ్వర్ ల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మరియు ఇటివలే నర్సాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి అమెరికా దేశంలో ప్రమాదంలో మరణించిన నిత్యానంద రెడ్డి కుటుంబాన్ని ముత్యం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లోల సురేందర్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి ఓస రాజేశ్వర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరాజు,వడ్యాల్ మరియు బోరిగాం సర్పంచులు మల్లికార్జున్ రెడ్డి,నరేష్, మాజీ సర్పంచులు మేకల రాజేంధర్ యాదవ్,మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ,మాజీ ఎంపీటీసీ గణేష్,లస్మన్న, భూమేష్,మల్లేష్ యాదవ్ నిర్మల్ మండలం కన్వీనర్, రామదాస్ మాజీ సర్పంచ్,గంగారెడ్డి మాజీ ఆత్మ చైర్మన్, మరియు తదితరులు ఉన్నారు

# బోనాల సందడితో శ్రీవాణి పాఠశాల కళకళ

**అమ్మవారు, పోతురాజు వేషధారణల్లో చిన్నారుల కనువిందు**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన సాంస్కృతిక ప్రదర్శనలు**



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 08, (నినాదం):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలు శ్రీవాణి పాఠశాలలో శనివారం వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన బోనాల సంబరాల్లో విద్యార్థులు అమ్మవారు, పోతురాజు వేషధారణల్లో అలరించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలు, వారస త్వంపై గౌరవభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ముఖ్య అతిథులుగా హాజరైన 16వ డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, ప్రెస్ భవన్ ఇంచార్జ్ గసిగంటి రవీందర్, మండల జనరల్ సెక్ర టరీ ఎ. కుమార్‌స్వామి విద్యార్థుల ప్రదర్శనలను వీక్షించి అభినందించారు. శివశక్తి ప్రియాంక బోనాల ఆట ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి. లక్ష్మణ్‌కుమార్, ప్రిన్సిపాల్ జి. మానస, ఎ. అశోక్, శారద టీచర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిడ్జికి మోక్షం ఎన్నడో..!

**వర్షం పడితే రాకపోకలకు నరకయాతన..**

**వాగు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే..**

**నాలుగేళ్లుగా పిల్లర్లకే పరిమితమైన వంతెన నిర్మాణం**



**చింతలమానేపల్లి, ఆగస్టు 8(నినాదం):** చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్ గ్రామంలోని నాయకపు గూడ వాగు వర్షం పడితే చాలు.. వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయి నాయకపు గూడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చింతలమా నేపల్లి మండలం బాబాసాగర్ గ్రామ పరిధిలోని నాయకపు గూడకు సరైన రహదారి, వంతెన సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. నాయకపు గూడ నుంచి బాబాసాగర్ గ్రామానికి వెళ్లాలంటే వాగు దాటాల్సిందే. సాధారణ రోజుల్లో రాకపోకలు సాగుతున్నప్పటికీ భారీ వర్షాలు కురిసినప్పుడు వాగు పొంగిపొర్లడంతో అవతలి వైపు వెళ్లడం ప్రమాదకరంగా మారుతోంది. నిత్యావసర సరుకుల కోసం బాబాసాగర్‌తో పాటు మండల కేంద్రానికి వెళ్లాల్సిన ప్రజలు సైతం వాగు ఉధృతిని దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

**అత్యవసర వేళల్లో మరింత ఇబ్బంది.**

వర్షాకాలంలో అనారోగ్యానికి గురైన వారు, గర్భిణులు, చిన్నపిల్లలు అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చినప్పుడు పరిస్థితి మరింత దయనీయంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులో నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో ద్విచక్ర వాహనాలు, ఎడ్లబండ్లతో వాగు దాటే ప్రయత్నాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. నీటి ఉధృతి పెరిగితే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**నాలుగేళ్లుగా పిల్లర్లకే పరిమితం?**

నాయకపు గూడ నుంచి బాబాసాగర్ గ్రామానికి మధ్య వాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి సుమారు నాలుగేళ్లు గడిచినా పనులు పూర్తికాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. వంతెనకు పిల్లర్లు నిర్మించి పనులు నిలిచిపోవడంతో తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
వంతెన నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో తమ కష్టాలు తీరడంతో పాటు రాకపోకలు సులభతరం అవుతాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నాయకపు గూడ ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# నేర నివారణకు కృషి చేయాలి

**మంథని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్**






**మంథని ఆగస్టు 8 (నినాదం) :** నేర నివారణకు కృషి చేయాలని గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం మంథని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలు,కీలక రికార్డులు,కేసు ఫైళ్లను పరిశీలించారు. పెండింగ్ ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని, జజుచీలో కేసులు, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఏసీపీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని,నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

**ఘరానా దొంగ అరెస్ట్...** అంతర్ జిల్లా ఘరానా దొంగను శనివారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకొని రిమాండ్ కు తరలించినట్టు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. మంథని సీఐ కార్యాలయంలో దొంగ అరెస్టు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు చెందిన వనం రాము అనే వ్యక్తి ఊరు ఊరు తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని పగటపూట రెక్కి నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు పాల్పడేవారన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని రామగిరి ,ముత్తారం, ధర్మారం మండలాల్లోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున దొంగతనాలకు పాల్పడ్డారు అన్నారు. ఇళ్లలో ఉన్న తాళం పగలగొట్టి బంగారం, నగదు దోచుకుని అందులో కొంత మొత్తాన్ని తన భార్యకు ఇచ్చి మిగతా డబ్బులతో జల్సాలు చేసేవాడు అన్నారు. నిందితుడు తన భార్య కవితతో పాటు దాసర రవి వనం పాపయ్య తమ్ముడు నగేష్‌తో కలిసి ఈ దొంగతనాలకు పాల్పడ్డాడు అన్నారు. వరుసగా నేడు దొంగతనాలు చేసిన రాము ను చాకచక్యంగా పట్టుకున్న మంథని సీఐ భుద్దే స్వామి, రామగిరి ఎస్సై శ్రీనివాస్ , హెడ్ కానిస్టేబుల్ భార్గవ్ కానిస్టేబుల్ దుబాసి రమేష్, బంగ్లా రాజ్ కుమార్ ,అభిషేకులను అభినందించారు.

# నో సెల్లార్.. నో పార్కింగ్

**మంచిర్యాల, ఆగస్టు 8 (నినాదం):** మంచిర్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. కొత్త షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఆసుపత్రులు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లు, బ్యాంకులు, రెస్టారెంట్లు, వాణిజ్య సముదాయాలు వరుసగా నిర్మాణమవుతున్నాయి. కానీ ఈ అభివృద్ధి వెనుక ఒక చేదు వాస్తవం దాగి ఉంది. అదే "నో సెల్లార్... నో పార్కింగ్" నిబంధన అమలులో పూర్తిగా వైఫల్యం. ఫలితంగా రోడ్లే పార్కింగ్ స్థలాలుగా మారిపోయి ప్రజలు నిత్యం ట్రాఫిక్ కష్టాలతో సతమత మవుతున్నారు.




**అడుగు ముందుకు వేయాలన్నా ఇబ్బందే..**

పట్టణంలోని ప్రధాన రహదారులు ఉదయం నుంచి రాత్రి వరకు వాహ నాలతో నిండిపోతున్నాయి. దుకాణాల ముందు, ఆసుపత్రుల వద్ద, బ్యాంకుల సమీపంలో, మార్కెట్ ప్రాంతాల్లో రోడ్డు రెండు వైపులా కార్లు, బైకులు నిలిపివేయడంతో నడిచే స్థలం కూడా కనిపించడం లేదు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్డు దాటాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.

**సెల్లార్ పేరుంది.. పార్కింగ్ మాత్రం లేదు..**

నగరాభివృద్ధి నిబంధనల ప్రకారం వాణిజ్య భవనాలకు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం ఉండాలి. కానీ అనేక భవనాల్లో సెల్లార్‌ను పార్కింగ్ కోసం కాకుండా దుకాణాలు, గోదాములు, కార్యాలయాలుగా మార్చిన ట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా వాహనాలన్నీ రోడ్లపైనే నిలిపివేయాల్సి వస్తోంది.

**ట్రాఫిక్ జామ్‌లతో నరకయాతన**

పట్టణంలోని ప్రధాన కూడళ్లు, వ్యాపార కేంద్రాల్లో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. రెండు నిమిషాల దూరాన్ని చేరుకోవడానికి పది నుంచి పదిహేను నిమిషాలు పడుతోంది. అత్యవసర సేవలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సమయానికి వెళ్లలేకపోతే దాని ప్రభావం ప్రాణాలపైనా పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
వ్యాపారులకూ ఇబ్బందులే పార్కింగ్ సౌకర్యం లేక వినియోగదారులు దుకాణాలకు రావడానికి వెనుకాడుతున్నారని వ్యాపారులు చెబుతున్నా రు. వాహనం ఎక్కడ పెట్టాలి అన్న సందేహంతో చాలామంది కొనుగోళ్లు మానేస్తున్నారని వారు అంటున్నారు. అభివృద్ధి చెందిన మార్కెట్‌గా ఎదగాలంటే ముందుగా పార్కింగ్ సమస్య పరిష్కారం కావాలని అభిప్రాయపడు తున్నారు.

**పాదచారుల హక్కు ఎక్కడ?...**

రోడ్లు వాహనాలతో నిండిపోవడంతో పాదచారులకు నడిచే స్థలం లేకుండా పోతోంది. ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడం, రోడ్లపై పార్కింగ్ పెరగడం వల్ల ప్రమాదాల ముప్పు అధికమైంది. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. సెల్లార్ లేకుండా భవనాలకు అనుమతులు ఎలా వచ్చాయి.. పార్కింగ్ లేకుండా వాణిజ్య సముదాయాలు ఎలా నడుస్తున్నాయి, నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై చర్యలు ఎందుకు లేవు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి నిబంధ నలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు తీసుకోవాల్సిన సమయం ఇదే**

పట్టణంలోని అన్ని వాణిజ్య భవనాలపై ప్రత్యేక సర్వే నిర్వహించాలి. పార్కింగ్‌ను ఇతర అవసరాలకు వినియోగిస్తున్న భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ ఆక్రమణలను తొలగించి, రోడ్లపై పార్కిం గ్‌ను నియంత్రించాలి. అవసరమైన చోట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మల్టీ లెవల్ లేదా ప్రజా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉంది. పట్టణ అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు... ప్రజలు ఇబ్బంది లేకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడం కూడా. ప్రతి రోజు ఉద్యోగానికి, ఆసుపత్రికి, పాఠశాలకు, మార్కెట్‌కు వెళ్లే సామాన్యుడు పార్కింగ్ కోసం పడుతున్న ఇబ్బందులు తగ్గినప్పుడే అభివృద్ధి ఫలితం ప్రజలకు చేరుతుంది. నిబంధనలు కఠినంగా అమలు చేసి "నో సెల్లార్... నో పార్కింగ్" విధానాన్ని కార్యరూపంలోకి తీసుకురావా లని మంచిర్యాల ప్రజలు కోరుతున్నారు.

## ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతుల

# మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు

**పంట మార్పిడి విధానాలతో రైతులకు నష్టం ఉండదు - అందుబాటులోని నీటిని శాస్త్రీయంగా వినియోగించుకోవాలి**

**వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి**

**రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు**





**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 08 ( నినాదం):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయ రంగం, నీటి వినియోగం తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని, ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాల అమలు ద్వారా రైతులు నష్టాలను నివారించడంతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు పంటల వైవిధ్యంపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టిన పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయా లని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అందుబా టులో ఉన్న నీటి వనరులు, సాగు ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం అందించేందుకు గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వారీగా వర్షపాతం, పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సమావేశం అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు నీటి వినియోగం, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్ఓ రాథోడ్ రమేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

ఆదివారం, తెలంగాణ
09 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## చేనేత రంగాన్ని బలోపేతం చేసి కార్మికులను ఆదుకోవాలి



**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):** రాష్ట్రంలో చేనేత కార్మికులను ఆదుకోవడానికి చేనేత రంగాన్ని బలోపేతం చేయాలని కాంగ్రెస్ నాయకులు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని కోరారు. హైదరాబాదులోని ఎంపీ నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ, కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 8(నినాదం):** ఓల్డ్ అల్వాల్‌లోని వివిఆర్ గార్డెన్‌లో నిర్వహించిన అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం అభివృద్ధికి మరియు ఆర్యవైశ్య సమాజ సంక్షేమానికి వారు మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా అమర శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గోలి వేణుగోపాల్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుమ్మడివెల్లి శ్రీనివాసులు గుప్తా, కోశాధికారిగా తోడుపునూరి రవి గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, దోలి రమేష్, రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శరణగిరి, సురేష్, అతిక్ పాషా, శిల్ప, వర్ష, హరిత, రేవంత్ రెడ్డి, తిరుమల్, పెంటారెడ్డి, సత్యనారాయణ, సతీష్ తదితరులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## గాంధీ సరోవర్ భూ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సామ ఇంద్రపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్ , ఆగస్టు 8 ( నినాదం):** మూసి సుందరీకరణ పునర్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదర్గూడా భూ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. శనివారం భూ రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సుందరి కరణ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు భూసేకరణపై హైదర్గూడా ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని ఎమ్మెల్యేకు వివరించారు. భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారంగా ప్రభుత్వం చెల్లించాలని తెలిపారు. భూమి సేకరణ కోసం మొత్తం 30 ఎకరాల భూమి పోతుందన్నారు. ఇక్కడ ఒక ఎకరా భూమి మార్కెట్ రేటు ప్రకారం 100 కోట్ల పైగా ఉంటుందని తెలిపారు. దాని ప్రకారం భూమి విలువ రెట్టింపు స్థాయిలో బాధితులకు చెల్లించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడితే 25 తారీకు వరకు నివేదిక వస్తుందని తెలియజేశారని తెలిపారు. .రైతుల పక్షాన ప్రభుత్వంతో మాట్లాడి తగిన న్యాయం చేకూరుస్తానని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి పెంటా రెడ్డి, కె సుభాష్ రెడ్డి, కొమురయ్య, చాకలి హరి,హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పూజిత ఎన్క్లేవ్ నూతన వెల్ఫేర్ కమిటీ కార్యవర్గం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం):** సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పూజిత ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూజిత ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఆనంతుల విద్యాసాగర్, వారి కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఒకతాటిపై ఉండి ప్రజలు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేపాల శ్రీనివాస్ రావు చౌదరి, సహాయ కోశాధికారి నాగార్జున కంభం, శరత్, బెనర్జీ ,రాజు, వెంకట్ రాజు, శ్రీనివాస్ రెడ్డి,ఉదయ్, శివారెడ్డి , శ్రీనివాసులు, రణధీర్, అరవింద్, యాదగిరి, ఏకె.రావు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర ప్రజా రవాణా వైపు వేగంగా అడుగులు

యుఐటిపి ఇండియా బస్ కాన్ఫరెన్స్ 2026' విజయవంతం

ప్రపంచ స్థాయి వేదికపై మెరిసిన తెలంగాణ ఆర్టీసీ

కన్వీనర్ హోదాలో పాల్గొన్న టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం):** వేగంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా పర్యావరణ అనుకూల, అధునాతన సాంకేతిక ఆధారిత బస్సు రవాణా వ్యవస్థను రూపొందించే ప్రధాన లక్ష్యంతో ఢిల్లీలో యుఐటిపి ఇండియా బస్ కాన్ఫరెన్స్ 2026' ను రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో దేశంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటి నిర్వహణ, ఛార్జింగ్, మౌలిక సదుపాయాలు, డిజిటల్ చెల్లింపులపై ఈ అంతర్జాతీయ సదస్సు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించింది. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి కన్వీనర్ హోదాలో హాజరై ప్రసంగించారు. టీజీఎస్ ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు సంస్థను ఆర్థికంగా, నిర్వహణాపరంగా బలోపేతం చేసేందుకు చేపడుతున్న విప్లవాత్మక నిర్ణయాలను సంస్థ ఎండీ తన సమగ్ర ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని పెంచడం, ప్రయాణికులకు సురక్షితమైన డిజిటల్ సేవలు అందించడం, క్షేత్రస్థాయిలో రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు సంస్థ చేపడుతున్న ఆధునిక సంస్కరణలను ప్రపంచ స్థాయి ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల రవాణా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, విధాన రూపకర్తలు, నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి బస్సుల నిర్వహణ, ఆర్థిక సవాళ్లు, సబ్సిడీలు, ప్రభుత్వాల మద్దతుపై లోతుగా చర్చించారు. సదస్సు రెండవ రోజు శుక్రవారం పరిశ్రమల అధినేతలు, అంతర్జాతీయ నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులు పాల్గొని స్మార్ట్ మొబిలిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత, భవిష్యత్తు రవాణా నమూనాలను వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ట్రాఫిక్ వేళలను ముందే ఊహించి బస్సులను నడిపే ప్రిడిక్టివ్ మొబిలిటీ పద్ధతులను ఈ సమావేశంలో నిపుణులు ప్రతిపాదించారు. నెట్-జీరో' కార్బన్ ఉద్గారాల లక్ష్య సాధనలో భాగంగా 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం, వీటి కోసం గ్రీన్ బాండ్లు, దీర్ఘకాలిక తక్కువ వడ్డీ రుణాల ద్వారా నిధులు సమకూర్చడంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రయాణికులకు వై-ఫై, డిజిటల్ టికెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు మెట్రో, బస్సు, ఆటో సేవలను 'నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్' (ఎన్ సి ఎం సి) ఎంఏఏఎస్ 2.0 (మీఖ్యూా) యాప్ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సంస్థల ఆర్థిక బలోపేతానికి ప్రకటనలు, డేటా మోనిటైజేషన్, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పి పి పి) ద్వారా అదనపు ఆదాయం పొందాలని స్పష్టం చేశారు. భవిష్యత్తు సాంకేతికతల్లో భాగంగా డ్రైవర్ రహిత అటానమస్ షటిల్స్, అర్బన్ ఎయిర్ మొబిలిటీ వినియోగంపై కీలక ప్రతిపాదనలు చేశారు. సమర్థవంతమైన రవాణా మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థల మధ్య బలమైన సమన్వయం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ఆర్టీసీ ఎండీలు, అంతర్జాతీయ ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, స్టార్టప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇది పేదల ప్రభుత్వం... గరీబోళ్ళు మెచ్చిన ప్రభుత్వం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**జవహర్ నగర్, ఆగస్టు 8 ( నినాదం):** కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని తెలంగాణలో ముఖ్యంగా గరీబోళ్లు మెచ్చిన ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తెలిపారు. శనివారం చంద్రపురికాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ మొగిలిపాక పరశురాం, టీఆర్ఎస్వీ అధ్యక్షుడు నర్ర మహేష్, రాహుల్ కథమ్, బబ్లూ ముదిరాజ్ అనుచరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరారు. మొదటగా బాలాజీనగర్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం చంద్రపురికాలనీలోని కమ్యూనిటీ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ జవహర్ నగర్ లో 210 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, సుమారు 50 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంబం కానున్నాయన్నారు. జవహర్నగర్, చంద్రపురికాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. మరో రూ.5 కోట్లతో డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పాత ఇండ్లను కూల్చి నూతనంగా నిర్మించుకునే వారు తహసీల్దార్కు ధరఖాస్తు చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు రానివ్వమన్నారు. కాంగ్రెస్ తోనె సామాజిక న్యాయం జరుగుతుందని ఇప్పటికే 100 ఫీట్ల ప్రధాన రహదారి పనులు జరుగుతున్నాయని త్వరలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నామన్నారు. ప్రతీ కాలనీలో మట్టిరోడ్డు లేకుండా చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతికోటేష్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానంద్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనంతలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ ఈగ స్వేతరాజు ముదిరాజ్, మాజీ కార్పోరేటర్లు వేణు, కుతాడి శ్రీకాంత్, సాయికుమార్, నాయకులు బల్లి శ్రీనివాస్, వినయ్, మిట్టూ యాదవ్, రజితగోపాల్, బూడిద వెంకటేష్, కారింగుల రాజుగౌడ్, చిట్టిబాబు, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పేద దివ్యాంగ... కుటుంబానికి నాయకుల అండ

సమ్మయ్య దశదిన కార్యక్రమానికి సామగ్రి అందజేత



**జవహర్ నగర్, ఆగస్టు 8 ( నినాదం):** పేదలకు అనాధలకు అభాగ్యులకు జవహర్ నగర్ గడ్డ ఎప్పుడు అండగా ఉంటుందని జవహర్ నగర్ నాయకులు తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్‌నగర్ 10వ డివిజన్‌కు చెందిన పేద వికలాంగుడు సమ్మయ్య కుటుంబానికి పలువురు నాయకులు అండగా నిలిచారు. స్పైనల్ కార్డ్ ఇంజురీ, బ్రెయిన్ ట్యూమర్‌తో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మయ్య గతవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించనున్న దశదిన కార్యక్రమానికి అవసరమైన సామగ్రిని శనివారం నాయకులు అందజేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ పలువురు దృష్టికి తీసుకువచ్చి తన వంతు సహాయంగా ఈ కార్యక్రమానికి సహకరించాలి అని అనడంతో శివ కష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, వికలాంగుల సంఘాల ప్రతినిధులు తమ వంతు సహకారం ముందుకు వచ్చి అందించారు. జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్తడి సాయి, వికారాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మాయ బ్రహ్మ నరసింహ, సీనియర్ నాయకులు నాగులు ముదిరాజ్, సీనియర్ వికలాంగుల నాయకులు టైగర్ నరసింహ, ఎంపీ.ఆర్.డి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గంగిరెడ్డి, ఎంపీ.ఆర్.డి సీనియర్ వికలాంగుల నాయకులు ధనరాజ్, రాజేందర్, నర్సింగరావు, అప్పారావు,రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగుల సతీష్, పాత్రికేయులు గంగాధర్ చారి, చింతల విజయ్ కుమార్, జినుక రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని కొండల్ ముదిరాజ్ తెలిపారు. సమ్మయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి కుటుంబ పరిస్థితిని తీసుకెళ్లి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని, అలాగే సమ్మయ్య కుమార్తెల చదువుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెరుగు శివకృష్ణ అన్నారు.

## రాయి కొట్టడమే మా జీవనాధారం.. దానిని అడ్డుకుంటే మా బతుకులు ఎలా?

- వడ్డెరల ఉపాధికి అనుమతులు ఇవ్వాలి
- మెదక్ జిల్లా అధ్యక్షుడు దండుగుల దుర్గా సాయిలు



**కొల్చారం, ఆగస్టు 8 ( నినాదం ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంచెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ ఫంక్షన్ హాల్‌లో శనివారం వడ్డెర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లాలోని వివిధ మండలాల వడ్డెర సంఘం అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొని వడ్డెరల సమస్యలు, జీవనోపాధి, ఉపాధి అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల దుర్గా సాయిలు మాట్లాడుతూ.. వడ్డెరల జీవనం రాళ్లతో ముడిపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాతల కాలం నుంచి తండ్రుల వరకు, ప్రస్తుతం తమ కుటుంబాలు కూడా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం రాయి కొట్టే వృత్తికి అడ్డంకులు ఏర్పడటంతో వడ్డెర కుటుంబాలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలోని అనేక వడ్డెర కుటుంబాలకు కనీసం గుంట భూమి కూడా లేదని, చాలామందికి సొంత ఇళ్లు లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "మా బతుకు రాయిపైనే ఆధారపడి ఉంది. రాయి కొట్టడమే మా జీవనోపాధి. ఆ వృత్తిని కూడా అడ్డుకుంటే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలి?" అని ప్రశ్నించారు. గత రెండేళ్లుగా ప్రతి మండలంలో అటవీశాఖ అధికారులు రాళ్లు కొట్టే తమ సంప్రదాయ వృత్తిని అడ్డుకుంటున్నారని దుర్గా సాయిలు తెలిపారు. ఉపాధి కోల్పోవడంతో అనేక వడ్డెర కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. గత ప్రభుత్వాల సమయంలో కూడా తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్‌గా జరుపటి జైపాల్‌ను, తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుకను నియమించడం పట్ల వడ్డెర సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

**అడవుల్లోని బండలపై రాయి కొట్టేందుకు అనుమతులు ఇవ్వాలి**

తెలంగాణ ముఖ్యమంత్రి తమ వడ్డెరల సమస్యలను ప్రత్యేకంగా పరిగణించి జీవనోపాధి కోసం అడవుల్లో ఉన్న అనుమతించదగిన బండలపై రాయి కొట్టుకునేందుకు చట్టబద్ధమైన అనుమతులు కల్పించాలని దుర్గా సాయిలు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటిస్తూ, అటవీశాఖ సంబంధిత అధికారుల పర్యవేక్షణలో వడ్డెరలకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని కోరారు. వడ్డెర కుటుంబాలకు భూమి, గృహాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సంప్రదాయ వృత్తిని కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో నాయకులు కోరారు. వడ్డెరల బతుకులు రాయితో ముడిపడి ఉన్నాయని, ఆ రాయిని దూరం చేస్తే వారి జీవనాధారం కూడా దూరమవుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు దుర్గ సాయిలు, కొల్చారం మండలం అధ్యక్షులు ఓర్స ఈశ్వర్, దారంగుల ఎల్లయ్య, ఎత్తరి పెంటయ్య, వల్లపు శ్రీనివాస్, సంపంగి రమేష్, జరుపటి రాజు, హనుమంతు, వెంకటేశం, యాదగిరి, నిఖిల్, రమేష్, ఎల్లేష్, కుమార్, నాగయ్య, శివరాములు, పోచయ్య, నాగరాజ్, వీరేశం వడ్డెర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో ఘనంగా విజయదుర్గ పెద్దమ్మతల్లి బోనాలు..

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్!



**రామచంద్రపురం, ఆగస్టు 08(నినాదం) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ వేడుకలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ పరిధిలో అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ విజయదుర్గ పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన బోనాల మహోత్సవం కనులపండువగా సాగింది. చైర్మన్ కొల్లూరి సత్తయ్య మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ కుటుంబ సభ్యుల ప్రత్యేక ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, యువత, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం.. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవంలో జోగిని శ్యామల బోనం ఎత్తుకొని చేసిన ప్రత్యేక నృత్యం భక్తులను ఎంతగానో అలరించింది. అమ్మవారి నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగగా, తెల్లాపూర్ ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ మాట్లాడుతూ.. "తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

తోషిబా పరిశ్రమలో సిఐటియు కృషితో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంపు

కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్



**పటాన్చెరు, ఆగస్టు 08(నినాదం):** కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంచాలని చట్టపరమైన సౌకర్యాలు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ సెలవులు గుర్తింపు కార్డులు ఈయల్స్ ఓటి డబల్ ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తోషిబా యూనియన్ అధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. ఈరోజు తోషిబా పరిశ్రమ వద్ద జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథి గా మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ తెచ్చిందని వాటితో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని దేశవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాల సవరిస్తూ జీవో నెంబర్ 6 విడుదల చేసింది అని అన్నారు. జీవో విడుదల చేసి రెండు నెలలైనా అనేక పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. తోసిబా పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులందరికీ జీవో ఆరు ప్రకారం కనీస వేతనాలు అమలుకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. జూన్ 1 నుండి కనీస వేతనం అమలు చేస్తూ జూన్ జూలై రెండు నెలల ఏరియాస్ వస్తాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను రూ. 42000/-పెంచాలని డిమాండ్ చేశారు.

**ఐక్య పోరాటాలతోనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం**

సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ కనీస వేతనాలు పెంచాలని చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని సిఐటియు నిర్వహించిన పోరాటాలతో సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్మికులకు పోరాటాలు తప్ప మరో మార్గం లేదని అన్నారు.. సంగారెడ్డి జిల్లాలో కాంట్రాక్ట్ కార్మికులను ఏకం చేసి హక్కుల కోసం పోరాడుతున్నది సిఐటియు అని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో కాంట్రాక్ట్ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. తోషిబా యూనియన్ జనరల్ సెక్రెటరీ అనంతరావు యూనియన్ నాయకులు పొలం రాజు శ్రీధర్ నరేందర్ వెంకటేశ్వర్లు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆదివారం। తెలంగాణ
9 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కొండనాగులలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం



**బల్మూర్ మండలం ఆగస్టు 8 (నినాదం ):** భారతీయ జనతా పార్టీ బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు బాలస్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు మరియు బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమేష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ మోర్చాల మండల స్థాయి పూర్తి కమిటీల ఏర్పాటు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అలాగే SIR కార్యక్రమంపై మండల స్థాయి సమీక్ష నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్ చౌహాన్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోల్గం సైదులు, సంఖ్యల ఆంజనేయులుతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మండల పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ పాదయాత్ర

### సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టి. శంకర్



**జవహర్ నగర్, ఆగస్టు 8 ( నినాదం):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు జవహర్‌నగర్ ప్రాంతంలో గత మూడు రోజులుగా ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు చేపట్టిన పాదయాత్ర ఘనంగా ముగిసింది. ఈ పాదయాత్రలో భాగంగా నాయకులు, కార్యకర్తలు కోళ్ల ఫారం, బజరంగ్ కాలనీ, సిపిఐ కాలనీ, జ్యోతి నగర్, లక్ష్మీ నగర్, శ్రీరాంనగర్ కాలనీలలో విస్తృతంగా పర్యటించి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి తోటపల్లి శంకర్ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం సామాన్య, నిరుపేద ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెంపు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తోటపల్లి శంకర్, సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, నిమ్మల నరసింహులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, దర్శనం యాదగిరి సిపిఐ మండల కార్యదర్శి, పి. నరసింహ సిపిఐ సీనియర్ నాయకులు, అంబాల ఎల్లయ్య ఏఐటీయూసీ అధ్యక్షులు, డి. మల్లిక, సిహెచ్. మాధవి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశనేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో తిలతైల అభిషేక పూజలు.



**బిజినపల్లి మండలం ఆగస్టు 8 (నినాదం):** శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాడ మాసం క్రిష్ణ పక్షంనాడు దశమి శనివారం రోహిణి నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అ-ర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల పేరు మీద రోడ్ల నిధులు మింగేస్తారు



**వెల్దుర్తి, ఆగస్ట్ 8 (నినాదం):** మాసాయిపేట మండల పరిధిలోని బొమ్మరం గ్రామ పంచాయతీ శివారులోని గల్ఫ్ కంపెనీ వెళ్లే మట్టి రోడ్డు మార్గం లింక్ కలిపే తూప్రాన్ వెల్దుర్తి, వరకు కలుపుతుంది కొన్ని సంవత్సరాలు తరబడి నాసికమైన పనులకు కాంట్రాక్టర్లు మట్టి రోడ్లు వేసుకొని డబ్బులు సంపాదించుకోవడం ఆనవాయితీగా వస్తుంది మధ్యలో కిలోమీటర్ దూరంలో గల్ఫ్ కంపెనీ వరకు డాంబర్ రోడ్డు వేయడం మర్చిపోయారు ద్విచక్ర వాహనం విద్యార్థులు పనుల మీద వ్యాపారస్తులు ఉద్యోగులు వెళ్లడం చాలా ఇబ్బందిగా మారిందని ప్రజలు కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అని ఆరోపిస్తున్నారు అనంతరం ఇప్పటికైనా బొమ్మరంకు నిధులు మంజూరైన బొమ్మరం నుండి గల్ఫ్ కంపెనీ వరకు రోడ్డు వేయాలని ప్రజలు కార్మికులు నిరుద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజలలో తిరుగుతూ కార్యకర్తలకు సమావేశంలో ప్రస్తావిస్తుంటారు గ్రామ సర్పంచ్ లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా రోడ్లు మంచిగా ఉంటే ప్రజలు మంచిగా ఉంటారు క్షేమంగా ఇంటికి వెళతారు అప్పుడు గ్రామ అభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు అదేవిధంగా రోడ్లను బాగు చేస్తే ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయి అని తెలిపారు

# అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

- 4 బైక్‌లు స్వాధీనం.

### ప్రత్యేక బృందాలతో ముమ్మర దర్యాప్తు

### ఐదుగురు నిందితుల అరెస్ట్

**కామారెడ్డి రూరల్, ఆగస్టు 08 ( నినాదం ) :** సదాశివనగర్ గ్రామానికి చెందిన హనుమంత్ రాజు తన బజాజ్ పల్సర్ మోటార్ం సైకిల్ నం. టీఎస్-08-హెచ్.వై-8176ను 24.07.2026 రాత్రి తన ఇంటి ముందు పార్క్ చేయగా, మరుసటి రోజు మోటార్ సైకిల్ కనిపించకుండా పోయింది. దీంతో బాధితుడు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారా లు, నిందితుల కదలికలు తదితర అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

### కేసు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన విషయాలు

దర్యాప్తులో ఏ1 షేక్ ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్, ఏ4 సయ్యద్ జుబేర్, ఏ5 షేక్ అయాన్, ఏ6 సచిన్ విశ్వనాథ్ ఖండేవాల్ కలిసి ఒక ముఠాగా ఏర్పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను దొంగిలిస్తున్నట్లు వెల్లడైంది. ఏ1 ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్‌లు ఏ ఏ2కు చెందిన టీవీఎస్ రైడర్ టీజీ-16-0674పై తిరుగుతూ హోటళ్లు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను గుర్తించేవారు. అనుకూలమైన వాహనాలను గుర్తించిన అనంతరం వాటిని దొంగిలించి ఏ4, ఏ5, ఏ6లకు తక్కువ ధరలకు విక్రయించేవారు. దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన ఏ4, ఏ5, ఏ6లు వాటి అసలు నంబర్ ప్లేట్లను తొలగించి నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చుకుని పోలీసులకు అనుమానం రాకుండా వినియోగించేవారు. అనంతరం వాటిని అధిక ధరకు విక్రయించి అక్రమంగా లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో తేలింది. సదాశివనగర్‌లో హనుమంత్ రాజుకు చెందిన బజాజ్ పల్సర్ టిఎస్-08-హెచ్.వై-8176ను ఏ1 ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్‌లు దొంగిలించి ఏ6 సచిన్‌కు రూ. 7,000లకు విక్రయించినట్లు వెల్లడైంది. ఏ6 సచిన్ అసలు నంబర్ ప్లేట్‌ను తొలగించి ఏంహెచ్-26-సీబీ-1576 నకిలీ నంబర్ ప్లేట్‌ను అమర్చినట్లు పోలీసులు గుర్తియిచారు.

### నిందితుల అరెస్ట్ -- 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం.

08.08.2026న పద్మాజీవాడి ఎక్స్ రోడ్ బ్రిడ్జి వద్ద పోలీసులు నిందితుల కదలికలను గుర్తించారు. ఏ4 జుబేర్, ఏ5 అయాన్, ఏ6 సచిన్‌లు నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చిన దొంగిలించిన పల్సర్ మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తుండగా, ఏ1 ఇమ్రాన్, ఏ2 అద్నాన్ ఖాన్‌లు మరో మోటార్ సైకిల్‌ను దొంగిలించి హైదరాబాద్‌లో విక్రయించాలనే ఉద్దేశంతో టీవీఎస్ రైడర్ పై వెళుతున్నారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని గమనించిన ఏ1, ఏ2లు తప్పించుకునేందుకు యూ-టర్న్ తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పద్మాజీవాడి ఎక్స్ రోడ్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మిగతా నిందితులను కూడా అదుపులోకి తీసుకుని



విచారించగా, మోటార్ సైకిల్ దొంగతనాలకు సంబంధించిన కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల వద్ద నుండి మొత్తం 4 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1. బజాజ్ పల్సర్ -- అసలు నంబర్: ఎంహెచ్-26-సిటీ-8348, నకిలీ నంబర్: టిఎస్-18-ఏ-9446, 2. బజాజ్ పల్సర్ - అసలు నంబర్: టీజీ-18-బి-1382, నకిలీ నంబర్: టీజీ-16-3642, 3. బజాజ్ పల్సర్ -- అసలు నంబర్: టీఎస్-08-హెచ్.వై-8176, నకిలీ నంబర్: ఏంఎచ్-26-సిబి-1576, 4. టీవీఎస్ రైడర్ -- టీజీ-16-0674 -- నేరాలకు ఉపయోగించిన వాహనం. అదేవిధంగా, నిందితులు పరస్పరం సంప్రదించేందుకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతర్ జిల్లా స్థాయిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి, ఐదుగురు నిందితు లను అరెస్ట్ చేసి, దొంగిలించిన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ పుష్పరాజ్ మరియు సిద్ధిఖీ సిబ్బంది ఎండి. అజహర్ ఫరూక్, ఏ. ఆర్. పి. సి శంకర్, సిసిఎస్ టీంకు చెందిన రవి, గణపతిలు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.

# నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు తీవ్ర అన్యాయం

### కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి: సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య

**బిజినపల్లి మండలం ఆగస్టు 8 (నినాదం ):** నాలుగు లేబర్ కోడ్ల అమలుతో దేశంలోని కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. శనివారం బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ మండల సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ.. లేబర్ కోడ్ల అమలుతో కార్మికులు, ఉద్యోగులపై పని భారం పెరుగుతుందని, జీతభత్యాలు పెరగకపోగా ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోతుందని అన్నారు. కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలుకు విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు నాలుగు లేబర్ కోడ్ల సవరణ, అమలును వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, వ్యవసాయ, ఉపాధి కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జైల్ భరో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణతో సామాజిక న్యాయానికి తీవ్ర విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో ప్రజల ఆదాయం గణనీయంగా పడిపోయిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమానికి



కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని రామయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి జస్వంత్ రవి, శ్రీశైలం, కృష్ణయ్య, వెంకటయ్య, బాలస్వామి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నమ్మ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, ఐకేపీ వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు మల్లీశ్వరి, తిరుపతమ్మ, నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కాశన్న, సీఐటీయూ మండల నాయకులు శుభాకర్, కృష్ణమ్మ, వెంకటమ్మ, అలివేలు, లక్ష్మి, భవనమ్మ, మంగమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.ఖ

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి




**భిక్కనూర్, ఆగస్టు 8(నినాదం):** కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణారెడ్డి సూచన మేరకు, బిక్కనూర్ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో ఆంతంపల్లి గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ జెండా గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత తెలుసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి కుంట లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్ష్మీదేవునిపల్లి సర్పంచ్ జె. లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, సాయి రెడ్డి రామచంద్రం, జిల్లా నాయకులు వల్లకొండ రవీందర్ రెడ్డి, పిట్ల రాజయ్య, సుధాకర్ రెడ్డి, అమృత రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఎల్. రాజు, భాస్కర్, బాల్‌లింగం, మాద రంజిత్, గంగల సురేష్, బీజేపీ నాయకులు పుట్నాల పవన్, వెంకట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం.

- బాలుడి కోసం జవహర్ నగం పోలీసుల నిరంతర కృషి.
- ఫలించిన "నినాదం"
- వార్తా కథనం.



**జవహర్ నగర్, ఆగస్టు 8 (నినాదం):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలో 15 రోజుల క్రితం తప్పిపోయిన దివ్యాంగుడు అఖిల్ ఆచూకీ లభ్యమైంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం గత నెల 26వ తేదీన ఆదివారం రోజు అంబేద్కర్ నగర్లోని తన నివాసం నుండి బయటకు వెళ్లిన అఖిల్ కనప డకుండా పోవడంతో తల్లిదం డ్రులు పోలీసులను ఆశ్రయించిన విషయం విధితమే. ఈ మేరకు ఈ ఘటనపై పలు వార్త పత్రికలతో పాటు నికా ర్సైన జర్నలిజానికి చిరు నామాగా మారిన "నినాదం పత్రిక "లో ప్రత్యేక కథనం వెలువడగా బాలుడి కోసం జవహర్ నగర్ పోలీసులు నిరం తరంగా శ్రమించి గాలింపు చేపట్టగా ఎట్టకేలకు బాలానగర్ మున్సిపల్ సిబ్బందికి కనిపించాడు. అఖిల్ ఆచూకీ కోసం జవహర్ నగర్ సిఐ సైదులు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. తన పేరు గాని అడ్రస్ కానీ కనీసం తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ గాని తెలపలేని దినస్థితిలో ఉన్న 24 ఏళ్ల అఖిల్ ను పట్టుకోవడానికి పోలీసులు ఛాలెంజ్ గా తీసుకున్నారు. మొదటగా పోలీసులు అంబేద్కర్ నగర్ నుండి బోయిన్పల్లి వరకు ఉన్న సుమారు 100కు పైగా సీసీ కెమెరాలను జల్లెడ పట్టి అక్కడి ప్రాంతంలో తిరుగుతున్నట్టుగా నిర్ధారించు కున్నారు. పోలీసులు ఒకవైపు ముమ్మరంగా వెతుకుతుండగానే ఎంతో చాకచక్యంగా మున్సిపల్ సిబ్బందికి సమాచారాన్ని చేరడంతో శనివారం ఉదయం బాలానగర్ లోని మున్సిపల్ సిబ్బంది అఖిల్ గురించి సమాచారాన్ని అందించారు. వెంటనే స్పందించిన సీఐ ఒక ప్రత్యేక బృందాన్ని బాలనగర్ కి పంపించారు. అఖిల్‌ను తీసుకువచ్చి అతని తల్లిదండ్రులకు అప్పజెప్పారు. దీంతో ఒక్కసారిగా ఆ తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు తప్పిపోయిన తమ బాబు దొరకడానికి సహకరించిన పోలీసు ఉన్నతాధికారులకు, సిబ్బందికి, ముఖ్యంగా, "నినాదం వార్త" కథనానికి, మీడియా ప్రతినిధులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





నినాదం
ఇంటి నుండి బయటకు వెళ్లిన
దివ్యాంగుడు అదృశ్యం
పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తండ్రి

## జైలు భరోను జయప్రదం చేద్దాం

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్



**అచ్చంపేట ఆగస్టు 8(నినాదం) :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నాడు మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించి క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో 2026 ఆగస్టు 10న జరిగే జైలు భరో ను జయప్రదం చేద్దాం అని కార్మికులతో కరపత్రాలు విడుదల చేశారు. అదేవిధంగా ప్రచార సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు కార్పొరేట్ అనుకూల విధానాలను ఎండ కడుతూ గ్రామ గ్రామాన బస్తీలు పారిశ్రామిక నివాస ప్రాంతాల్లో విస్తృతంగా సభలు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అచ్చంపేట పట్టణ కార్యదర్శి బి రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లేష్ మున్సిపల్ కార్మికులు తిరుపతయ్య ప్రవీణ్ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మూగ జీవాలు మృతి



**బుగ్గారం, ఆగస్టు 8(నినాదం):** విద్యుత్‌షాక్‌కు గురై రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన బుగ్గారం మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. బుగ్గారం గ్రామానికి చెందిన పరమాల లచ్చన్నకు చెందిన రెండు గొర్రెలు గోపులాపూర్ వెళ్లే మార్గంలోని టవర్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో లచ్చన్నకు సుమారు రూ. 45 వేల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. ఘటనపై విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదం కారణంగా మూగజీవాలు మృతి చెంది తాను తీవ్రంగా నష్టపోయానని, సంబంధిత అధికారులు ఘటనపై పరిశీలన జరిపి నష్టపరిహారం అందించాలని బాధితుడు పరమాల లచ్చన్న కోరారు.



# పేదలకు సీఎం సహాయ నిధి అండ

### 52 మంది లబ్ధిదారులకు రూ.25.08 లక్షల చెక్కుల పంపిణీ

**మెట్‌పల్లి, ఆగస్టు 8: (నినాదం):** ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్‌రావు అన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 52 మంది లబ్ధిదారులకు రూ. 25,08,800 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా కల్పిస్తోందన్నారు. వైద్యం కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని సూచించారు. అనారోగ్యంతో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎం సహాయ నిధి ద్వారా అందిస్తున్న సాయం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో తన వంతు సహకారం అందించేందుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో



మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆయా మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్, జిల్లా నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
9 ఆగస్టు 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## స్నేహబంధం చాటుకున్న మిత్రబృందం..
### ఆపదలో స్నేహితుడికి సాయం



**అక్కన్నపేట, ఆగస్టు 8( నినాదం):** మండలంలోని అంతకపేట గ్రామానికి చెందిన జీపీ పారిశుద్ధ్య కార్మికుడు బండ సదయ్యకు పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. ఇటీవల ప్రమాదవశాత్తు సదయ్య కంటికి గాయం కావడంతో విషయం తెలుసుకున్న స్నేహితులు మానవతా దృక్పథంతో స్పందించారు. సర్పంచ్ కొయ్యడ సృజన్ఆధ్వర్యంలో సదయ్యకు రూ. 23 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలవడం ద్వారా స్నేహబంధం విలువను చాటుకున్నారు. స్నేహం అంటే కేవలం సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదని, కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా నిలిచి అండగా ఉండటమే నిజమైన స్నేహానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. తమ బ్యాచ్‌లోని ఏ స్నేహితుడికైనా ఆపద ఎదురైతే తమ వంతు సహాయం, సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. స్నేహితుడి కష్టాన్ని తమ కష్టంగా భావించి ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్. మహేందర్‌రెడ్డి, గంపల సతీష్, ఎన్. శ్రీనివాస్, వి. పరంధాములు, జి. రాజు, ఎన్. నాగరాజు, ఏ. సదానందం, ఎం. రాజేందర్, పి. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు శుభ్రత



**చేవెళ్ళ ఆగస్టు 08( నినాదం):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, 12వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ లిఅతెల్లి మనీషాలి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు లిఅతెల్లి అనంతరెడ్డిలి దంపతులు సొంత నిధులతో పోచమ్మ దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు వేయించారు. రాబోయే బోనాల వేడుకల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయం పరిసరాలను శుభ్రపరిచి ముస్తాబు చేయించారు. ఈ చొరవను హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజల తరఫున లిఅతెల్లి మనీషాలి, లిఅతెల్లి అనంతరెడ్డిలి దంపతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, బండారి ఆగి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అత్తిలి మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, అత్తిలి ప్రశాంత్ రెడ్డి లతో పాటు కాలనీవాసులు పలుగుట్ట భూమిరెడ్డి, మంగలి ప్రభు, తాళ్ల సాయి కిరణ్ గౌడ్, మల్లిపెద్ది రమేష్ గుప్తా, రెడ్డి శెట్టి సాయి కృష్ణ, దోరేపల్లి శ్రీకాంత్ గౌడ్, కిట్టు పంతులు, ఆశన్న గౌడ్, వివేక్ గౌడ్, సాయిరాం రెడ్డి శెట్టి, మహేశ్వరం నీరజ్, మల్కారం సన్నిత్, పుట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల నూతన వసతి గృహం నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్



**చేవెళ్ళ ఆగస్టు 08(నినాదం):** చేవెళ్లలోని ఎస్సీ బాలికల హాస్టల్కు నూతన వసతి గృహం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల హాస్టల్ ను సందర్శించి విద్యార్థులు, వార్డెన్‌తో మాట్లాడి వసతి గృహ సమస్యలపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొం టున్న ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగాచొరవ తీసుకొని, స్పందించి, ఎస్సీ బాలికలకు నూతన వసతి గృహం నిర్మాణం జరిగేలా సంబంధిత అధికా రులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందు లు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన వసతి గృహం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు..



## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, ఆగస్టు 08(నినాదం):** తొర్రూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనుల కోసం పాల కుర్తి శాసనసభ్యు రాలు యశ స్విని రెడ్డి కృషితో ఇటీవల రూ. 92 లక్షల నిధులు మంజూ రయ్యాయి.. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాద పూ ర్వకం గా కలిసిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌బట్టు నాయక్ , పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్ , డైరెక్టర్లు మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రూ. 92 లక్షల నిధులు మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కృషితో మార్కెట్‌లో మౌలిక వసతులు మరింతమెరుగు పడనున్నాయని, రైతులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిధులతో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మరింత ఆధునికంగా రూపుదిద్దుకోనుందని, రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకువచ్చిన సమయంలో మెరుగైన వసతులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలోనివ్యవసాయ మార్కెట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని మార్కెట్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా రైతులకు మరిన్ని సౌకర్యాలుక ల్పించేందుకు ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్ తో పాటు డైరెక్టర్లు, అచ్చి రెడ్డి, ప్రసాద్, గోపాల్ నాయక్, వెంకటాచారి, సామ రామూర్తి, రమేష్ నాయక్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 994 ఫోన్లు స్వాధీనం.. విలువ రూ.1.59 కోట్లు

- గత 20 రోజుల్లోనే 32 లక్షల విలువైన
- 200 మొబైల్ ఫోన్లు రికవరీ.
- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు
- 8.44 కోట్ల విలువైనా 5275 ఫోన్లు
- బాధితులకు అప్పగింత.
- కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర.





**కామారెడ్డి రూరల్,ఆగస్టు 08 ( నినాదం ):** మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు,వ్యక్తిగత ఫోటోలు,కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు,గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున,జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని (స్పెషల్ టీం) ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. కామారెడ్డి జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 20 రోజుల్లోనే 32 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని,అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 1.59 కోట్ల విలువైన 994 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 5275 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి సుమారు 8.44 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు,దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం సీఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున,గుర్తుతెలియని లింకులు,అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్:8712686114) గారిని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

# పేదలకు వైద్య సేవలే లక్ష్యం : కిషోర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 278 గాజులరామారం డివిజన్ లో శనివారంబికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి బొంగునూరు కిషోర్ రెడ్డి చేతుల మీదుగా మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గాజులరామారం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గంట శివారెడ్డి, కిషోర్, దేగల సతీష్ బాబు, శ్రీధర్ రెడ్డి, కావలి గణేష్, సాధు యాదవ్,నవీన్ రెడ్డి, నర్సింహారెడ్డి, రంజిత్ రెడ్డి, జగదీష్, సురేష్, నరేష్, సాయి, శ్రీరామ్, ప్రుద్వి, చైతన్య వెల్ఫేర్ సొసైటీ టీమ్, బికెఆర్ సభ్యులు స్థానిక ప్రజలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్కూటీని వెనుక నుంచి ఢీకొన్న కారు..

### – తండ్రి, కొడుకుకు తీవ్ర గాయాలు



**కాటారం, ఆగస్టు 08 (నినాదం):** స్కూటీని వెనుక నుంచి కారు ఢీకొనడంతో తండ్రి, కొడుకు తీవ్రంగా గాయపడిన ఘటన కాటారం మండలంలోని కొత్తపల్లి సమీపంలో 353(సీ) జాతీయ రహదారిపై శనివారం చోటుచేసు కుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన బోడ సాంబయ్య, ఆయన కుమారుడు బోడ శ్రావణ్‌కుమార్ పని నిమిత్తం స్కూటీపై భూపాలపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. అదే సమయంలో వరంగల్ నగర పరిధిలోని చింతల్ బ్రిడ్జి సమీపంలో నివాసముండే కాముని సంపత్ కుటుంబ సభ్యులతో కలిసి కారులో కాళేశ్వరం వెళ్తున్నాడు. బయ్యారం--కొత్తపల్లి స్టేజీల మధ్య పెట్రోల్ బంక్ వద్ద ముందు వెళ్తున్న స్కూటీని కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న సాంబయ్య, శ్రావణ్‌కుమార్ రోడ్డుపై ఎగిరిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను భూపాలపల్లిలోని 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద స్థలాన్ని పోలీసులు పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరుపై స్థానికులను అడిగి వివరాలు సేకరించారు.

# మొక్కలు నాటడంతో సమాజానికి మేలు : పత్య నాయక్







**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):** మొక్కలు నాటడంతో సమాజానికి మేలు జరుగుతుందని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ అన్నారు. శనివారం అమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్య నాయక్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పత్య నాయక్ యువసేన,అభిమానులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్, పార్టీ నేతలతో కలిసి పత్య నాయక్ కేక్ కట్చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం నాయకులు పత్య నాయక్ నుశాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మొక్కలు నాటారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మానవ సమాజానికి ఆధారమైన మొక్కల పెంపకంపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలల్సిన బాధ్యతను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాల న్నారు. అంతకు ముందు పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణి చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. సంత్ సేవాలాల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# జూరాల చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలి

- సాగునీరు అందించకుంటే రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి



**అమరచింత, ఆగస్టు 8, (నినాదం):** జూరాల ఎడమ కాలువ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జూరాల ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ ను రైతు సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల్లో రైతులతో మాట్లాడుతూ జూరాల లెఫ్ట్ కెనాల్ ద్వారా వానకాలం వరి సాగు కోసం నీరు వదలడం సాధ్యం కాదని చెప్పడం ద్వారా, రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే లెఫ్ట్ కెనాల్ కింద వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. కాలువ ద్వారా మరికొంతమంది రైతులు తుకాలు పోసుకున్నారని, ఈ సమయంలో ఇలాంటి మాటలు అధికారులు మాట్లాడడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నరని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్రంలోని అల్మట్టి, నారాయణపూర్ డ్యాములు ఇప్పటికే నిండి అలుగులు పారుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో ఇలా చెప్పడం సరైన పద్ధతి కాదని, ఒకవేళ వరి సాగుకు నీళ్లు సరిపోకపోయినపక్కన నున్న కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కాబట్టి వారితో మాట్లాడి వానకాలం వరి సాగు కు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా తెలంగాణ లోని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జూరాల డ్యామ్ లో 9 టీఎంసీల సామర్థ్యం ఉన్నప్పటికీ ఒండ్రు మట్టి రాళ్లు పేరుకు పోవడం ద్వారా ఎక్కువ నీళు నిల్వ చేసుకోకపోవడం వల్ల నష్టం జరుగుతుందని, భవిష్యత్తులో ఈవండ్రు పూడికగతీత పనులు చేపట్టాలని జూరాల ఎత్తును పెంచి 15 టీఎంసీల నీళ్లు నిల్వ ఉండే విధంగా కొత్తగా డిజైన్ చేయాలని, కర్ణాటకలో ముంపు కు గురవుతున్న ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లించి, శాశ్వత పరిష్కారం ఉండే విధంగా ప్రయత్నం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్శన లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎస్ గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు ఆర్ఎన్ రమేష్, మండ్ల రాజు, సిఐటియు నాయకులు ఎస్ రాజు, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్



**చేవెళ్ళ ఆగస్టు 08( నినాదం):** ఎస్సీ బాలికల వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు, వార్డెన్‌తో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నూతన హాస్టల్ నిర్మించాలని, స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### గెరిగంటి స్వప్న,లక్ష్మీనారాయణ.

### రోడ్డుపై నీళ్లలో కూర్చుని బిఆర్ఎస్ కౌన్సిలర్ నిరసన.



**కామారెడ్డి రూరల్ ఆగస్టు 08 ( నినాదం ):** రాత్రి కురిసిన వర్షానికి కామారెడ్డి పట్టణంలోని స్టేషన్ రోడ్డు పై పోలీస్ స్టేషన్ ముందు భారీగా నీరు నిలిచింది. దీంతో 46,47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న,లక్ష్మీనారాయణ రహదారిపై ఏర్పడిన నీటి కుంటలో కూర్చుని నిరసన తెలిపారు. కామారెడ్డి –కరీంనగర్ జాతీయ రహదారిపై నీరు నిలవడంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ మార్గంలోనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉండటంతో 108 అంబులెన్సు,రోగుల వాహనాలకు కూడా ఇబ్బందిగా ఉందన్నారు. సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, లేనిపక్షంలో అక్కడే దీక్ష చేస్తామని కౌన్సిలర్లు హెచ్చరించారు.



## కామారెడ్డి నియోజకవర్గ అభివృద్దే షబ్బీర్ ఆలీ లక్ష్యం.

### కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్.



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 08 ( నినాదం ):** కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పంచాయతీ రాజ్ శాఖ నుంచి 75.19 కోట్ల నిధులు మంజూరు కావడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్న గారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అహర్నిశలు కృషి చేస్తూ నిధులు మంజూరు చేయించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా పాలనలో ముందుకు సాగుతుందన్నారు నియోజకవర్గంలో విద్య,వైద్యం, త్రాగునీరు వంటి రంగాలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆయా రంగాల్లో నిధులకు ప్రజా ప్రభుత్వానికి నివేదిస్తూ నిధులు మంజూరుకు కృషి చేస్తున్నాం న్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవతో రానున్న రోజుల్లో నిధుల కేటాయింపుల వల్ల అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గానికి మహార్దశ కలగనుం దన్నారు. నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు,మంత్రివర్గానికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు

ఆదివారం, తెలంగాణ
9 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసిన :ఆవుల రాజిరెడ్డి




**వెల్దుర్తి, ఆగస్టు 8 (నినాదం):** రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గత నెలలో వెల్దుర్తి మండల ప్రజల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల (ఐ క్యాంపు) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ ఐ క్యాంపులో నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు అవసరమైన లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం వారికి ప్రత్యేకంగా కంటి అద్దాలను తయారు చేయించి, నేడు వెల్దుర్తి మండలంలోని శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాజన్న ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన వైద్య సేవలు పొందలేని ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజన్న ఫౌండేషన్ ప్రతినిధులు, వెల్దుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, పాల్గొన్నారు.




## ముష్కి చెరువు పరిరక్షణకు ప్రజా రణభేరి: ఏవి రంగనాథ్

### హైడ్రాకు మద్దతుగా భారీ ర్యాలీ




**రాజేంద్రనగర్, ఆగస్టు 8( నినాదం):** నర్సింగే సర్కిల్ మణికొండ ప్రాంతంలోని ముష్కి చెరువు పరిరక్షణ, అభివృద్ధి ప్రజా ఆస్తుల రక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌కు మద్దతుగా శనివారం స్థానిక కాలనీల నివాసితులు, ప్రకృతి ప్రేమికులు భారీ ర్యాలీని నిర్వహించారు. సాయి గౌతమ్ కాలనీ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పెంటయ్య కాలనీ, గీతాంజలి వేదిక్ స్కూల్ మీదుగా ముష్కి చెరువు వరకు సాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు రంగనాథ్ , హైడ్రా కు మద్దతుగా చెరువు పరిరక్షణ, అభివృద్ధిని కాంక్షిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ ప్రాంత పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి గౌతమ్ కాలనీ, ఖులీ ఖుతుబ్‌షా కాలనీ, పెంటయ్య కాలనీ ప్రజలతో పాటు హాల్‌మార్క్ విసినియా, మై హోమ్ అవతార్, ఆర్కిడ్ అపార్ట్‌మెంట్స్, ఐడియల్ లేక్ అపార్ట్‌మెంట్స్ నివాసితులు, సంకటహరణ హనుమాన్ ఆలయ సభ్యులు, పర్యావరణ ప్రేమికులు, మస్కి చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

**హైకోర్టుకు విజ్ఞప్తి**

విస్తృత ప్రజా ప్రయోజనాలను, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని హైకోర్టు ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించాలని కాలనీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఘనస్వాగతం



**చేవెళ్ళ ఆగస్టు 08( నినాదం):** విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గారికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకుని ఎమ్మెల్యే కాలె యాదయ్య గారిని పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గారి రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## పుట్టినరోజున అన్నప్రసాద సేవ.



**చేవెళ్ల అగస్టు 08(నినాదం):** పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహించడం సంతోషంగా ఉందని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా అన్నారు. భార్య లావణ్య పుట్టినరోజు సందర్భంగా శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి పుష్కరిణి సమీప హనుమాన్ దేవాలయంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం మానవత్వానికి ప్రతీక అని, అన్నారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నూతన పిఏసిఎస్ గూడెం శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

### సొసైటీ చైర్మన్‌గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌గారికి కృతజ్ఞతలు తెలిపారు

**కామారెడ్డి రూరల్,ఆగస్టు 08 ( నినాదం ) :** హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో కామారెడ్డి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్‌గా నియమితులైన గూడెం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కామారెడ్డి పిఏసిఎస్ సొసైటీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి గూడెం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గూడెం శ్రీనివాస్ రెడ్డి కి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధిలో,ముఖ్యంగా రైతుల ఆర్థిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నా రు. పీఏసిఎస్ ద్వారా రైతులకు అవసరమైన సేవలు మరింత సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని,రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో పిఏసిఎస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపిన గూడెం శ్రీనివాస్ రెడ్డి కామారెడ్డి సొసైటీ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు,రుణాలు,వ్యవసాయ సంబంధిత సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. నూతనంగా



బాధ్యతలు స్వీకరించిన గూడెం శ్రీనివాస్ రెడ్డి కిపలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల కామారెడ్డి మరియు కామారెడ్డి మండలానికి చెందిన నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## బీరంగూడలో సీసీ రోడ్డు ప్రారంభం

### ప్రజా సమస్యల పరిష్కారంలో

### ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**అమీన్ పూర్, ఆగస్ట్ 8,(నినాదం ):** పటాన్‌చెరు: బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ హోమ్స్ నుంచి నల్లూరి హైట్స్ అపార్ట్‌మెంట్స్ వరకు మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట దంపతులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా వ్యక్తిగతంగా ముందుకొచ్చి రహదారి నిర్మించడం అభినందనీయ మ న్నారు. నూతన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోనున్నాయని తెలిపారు. ప్రజల కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.







## పందిళ్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

**హుస్నాబాద్ ఆగస్టు 8(నినాదం):** హుస్నాబాద్ మండలం పందిళ్ల గ్రామంలో 9, 10వ వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, సంబంధిత అధికారులకు, సహకరించిన గ్రామ పెద్దలకు సర్పంచ్ తోడేటి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రహదారి సౌకర్యం మెరుగుపడటంతో ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న న్యాలపట్ల నరేందర్ రెడ్డి



**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, అందరిపై అమ్మవారి కృప ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. భక్తులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ పూజా కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి రూ. 1.50 లక్షల విరాళం

**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):** ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామ సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. వృథా ఖర్చులకు దూరంగా ఉంటూ, . పుట్టినరోజు వేడుకలకు బదులుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏడాది పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు ఆయన రూ. 1,50,000 విరాళంగా అందజేశారు. ఫ్లెక్సీలు, కేక్ కటింగ్స్ వంటి ఆడంబరాలకు స్వస్తి పలికి విద్యార్థుల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామ ప్రజలు మరియు విద్యావేత్తల నుంచి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి



## హిందూ యువశక్తి సమ్మేళనంను విజయవంతం చేయాలి




**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 8:(నినాదం ):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఈనెల 16వతేదీన హిందూ యువశక్తిసమ్మేళనం ను నిర్వహించనున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. బోధన్ నగర ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ క్షేత్ర కార్యకర్తల సమక్షంలో సమ్మేళనానికి సంబంధించిన ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. నగరంలోని హిందూ యువకులు, పెద్దలు సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయాలని బోధన్ నగర హిందూ యువశక్తి సమ్మేళనం సమితి సభ్యులు కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 8:(నినాదం ):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అందాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్అన్నారు. బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలోని జగజ్జనని ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్లలో, పరిసరాలలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రూమ్మజ్జి, పంచాయితీ కార్యదర్శి రంజిత్ సింగ్, గ్రామ పెద్దలు పల్లెన్న, రంజిత్, గొల్ల సాయిలు, తోట రాజు, నర్ర పెద్ద సుదర్శన్, లింగం, నగేష్, తదితరులు పాల్గొన్నారు

## టాస్క్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బహుమతుల ప్రధానం.

### టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు.



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 08 ( నినాదం ) :** తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం(టాస్క్) ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు టాస్క్ రాష్ట్ర అధ్యక్షులు ఆరోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విజన్ జూనియర్ కళాశాల మరియు సాందీపని డిగ్రీ కళాశాలల విద్యార్థులు సిరి చందన,ఫర్హానా బేగం,జీవిత,శ్రీలేఖ బహుమతులను సీనియర్ జర్నలిస్ట్ మరియు ఎడిటర్ అల్లం నారాయణ,ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి రవీందర్ యాదవ్ లు అందజేయడం జరిగిందని టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,అంబేద్కర్ యూనివర్సిటీ సహాయ ఆచార్యులు పడాల లక్ష్మణ్,నరేందర్ గౌడ్,రవీందర్ లు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు అందుబాటులో సేవలందించాలి

### గంప వెంకటేష్




**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్,కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, నాగిళ్ళ జగన్అ తిథిగా హాజరై కేక్ కట్ చేసి రమేష్‌కు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. రమేష్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా కాపర్తి సాగర్



**హుస్నాబాద్ ఆగస్టు 8( నినాదం):** ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా హుస్నాబాద్ పట్టణా నికి చెందిన కాపర్తి సాగర్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు ఎస్. అనిల్ నియమించారు రాష్ట్ర పదవి రవడనికి సహకరించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణ గారికి, రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, కార్య దర్శి అయిత రత్నాకర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమం, సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తాన ని,ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వం పెంపుకు కృషి చేస్తానని తెలి పారు కాపర్తి సాగర్ నియామకశీ పట్ల జిల్లా ఆర్యవైశ్య నాయకులు, హుస్నాబాద్ పట్టణ నాయకులు హర్షం వ్యక్తం చేసారు

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి :ఖలీల్



**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షులు అవ్వారి శివలింగం, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎంఏ ఖలీల్ ఘనంగా సన్మానించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీని ప్రధానిగా, రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.. నాయకులు రఫీ, నాసర్, మల్లేష్, రాజు, శీను తదితరులు పాల్గొన్నారు

## తిప్పాపూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా తిరుపారి భీమ్‌రెడ్డి



**బిక్కనూరు,ఆగస్టు 8(నినాదం):** తిప్పాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా శ్రీ తిరుపారి భీమ్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన కు పలువురు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. చైర్మన్‌గా బాధ్యతలు సమర్థవం తంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమా నికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తన నియామకా నికి సహకరించి, మార్గనిర్దేశం చేసిన ప్రభుత్వ సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌కు తిరుపారి భీమ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## బయో మాగ్నెటిక్ పరుపుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

**గూడూరు ఆగష్టు 8 (నినాదం ) :**
బయో మాగ్నెటిక్ పరుపు బయో థెరఫీ ద్వారా ఎన్నో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చునని ,సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని వైద్యులు చెబుతున్నారు.బయో థెరఫీ ద్వారా మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గుండె పనితీరు మెరుగుపరుచుతుంది.నరాల బలహీనత, కీళ్ళ నొప్పులు, మెడ నరాల గుంజడం, నడుం నొప్పి, కండరాల బలహీనత, అరికాళ్ళ మంటలు మండడం, కళ్ళు చేతులు తిమ్మిర్లు రావడం, అధిక బరువు తగ్గడానికి, గుండె పోటు రాకుండా ఉపయోగపడుతుంది. ఇలా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులన్న నివారించడానికి బయో మాగ్నెటిక్ పరుపు ప్రతి ఒక్కరు వాడాలన్నారు.ప్రతి ఒక్క కుటుంబం వాడవలిసి ప్రోడక్ట్ . ఎందుకంటే కరోనా తరువాత అనేక మంది గుండె పోటుకు గురైన విషాద సంఘటనలు చూశాం. అమీటీ ద్వారా డైరక్ట్ గా నాణ్యత గల బయో మాగ్నెటిక్ పరుపు ను అతి తక్కువ ధరలో పొందవచ్చు. అంతేగాక సమాజ హితం కోసం ,కాలుష్య రహిత వాతావరణం అందించడం కోసం రూపొందించిన ఎలక్ట్రికల్ స్కూటిని కొనుగోలు చేసిన వారికి బుకింగ్ అమౌంట్ తో ఉచితంగా అందజేయబడుతుంది. సోలార్ ,గాని వాటర్ ఐయోనైజర్లు కొనుగోలు చేసిన పొందవచ్చు.లేదా నేరుగా బయో మాగ్నెటిక్ పరుపు కొనుగోలు చేసిన అట్టి అమౌంట్ , ఎలక్ట్రికల్ స్కూటీ గాని సోలార్ గాని వాటర్ ఐయోనైజర్లు గాని కొనుగోలు చేసిన క్యాష్ బ్యాక్ ఆఫర్ వర్తిస్తుంది. అమిటి ఇండియా మార్కెటింగ్ ఇంఛార్జీలను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో జయప్రదం చేయండి

### సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్



**వైరా, ఆగస్టు 8, ( నినాదం)**
క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన జైల్ భరో కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ వైరా పట్టణంలో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల దోపిడీ నుంచి కాపాడాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను రక్షించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని, ప్రజలకు విద్య, ప్రజా వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ దేశమంతటా జైల్ భరో నిర్వహిస్తున్నామని తెలిపారు. జైల్ భరోలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్, నాయకులు మాడపాటి వెంకటేశ్వరరావు, చిట్టోజు నాగేశ్వరావు, దారా మోహన్ రావు, వెంకట్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జైల్ భరోను విజయవంతం చేయండి




**అమరచింత, ఆగస్టు 8, (నినాదం):**
ఆగస్టు 10 న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమ్మన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూర్ పట్టణంలో కర్షకులతో ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పేదలంతా జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిరసనలు ఉంటాయని కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పేదలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల ఉపాధ్యక్షులు ఎస్ రాజు బుచ్చన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి పాల్ రెడ్డి ఉపాధ్యక్షులు జిఎస్ గోపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్ భారతీయుడు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లగూడెం కేంద్రంగా ఆదివాసీ మండలం ఏర్పాటు చేయాలి

**మహాముత్తారం, ఆగస్టు 8 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం కేంద్రంగా ప్రత్యేక మండలం ఏర్పాటు చేసి ఆదివాసీ మండలంగా ప్రకటించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొలంరాజేందర్ డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగాబోర్లగూడెంలో సంఘం జెండాను ఆదివాసీ పెద్దమనిషి ఇనుముల సమ్మయ్యఆవిష్కరించారు.ఆగస్టు 9న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీదినోత్సవానికి జిల్లాలోని ఆదివాసీలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలనిరాజేందర్ పిలుపునిచ్చారు. నాయకపోడ్ తెగకు ప్రత్యేక గుర్తింపు కల్పించిపీవీటీజీ జాబితాలో చేర్చాలని, ఆదివాసీలకు 5వ షెడ్యూల్ హక్కులువర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో మేకల రాజు, మద్ద మనోజ్, గంపలక్ష్మణ్, ఎర్నేని సూరయ్య, బైరి కొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన స్పీకర్

**వికారాబాద్, ఆగస్టు 8(నినాదం ):**
వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఆర్టీఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ తండ్రి చాంద్ పాషా నిన్న రాత్రి స్వర్గస్తులవడంతో శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంత్యక్రియలో పాల్గొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

**-ఆయిల్ పామ్ సాగుతో కూడా మంచి ఆదాయం**
**-ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాలు కురిసే అవకాశం తక్కువ**
**-కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల బ్యూరో ఆగస్టు 8 (నినాదం):**
ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి ప్రస్తుతం పెద్ద ఎత్తున వరద వస్తున్నప్పటికీ ఆ నీటిని జిల్లాలో ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపుకొని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. జూరాల ప్రధాన కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసినప్పటికీ వరద తగ్గుముఖం పడితే కాలువలకు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా పడతాయన్న వాతావరణ శాఖ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ మొత్తం కాలువల ద్వారా నీటి విడుదల చేసే విషయంపై స్పష్టత లేదన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా ఆయకట్టు రైతులకు వరి సాగు చేయవద్దని ఇప్పటికే తెలియజేయడం జరిగిందన్నారు. ఈనెల 7న హైదరాబాదు నుంచి పలువురు మంత్రులు, అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. వచ్చే వేసవి ముగిసే వరకు ప్రజల తాగు నీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వరద నీటితో ఎత్తిపోతల పథకాల ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపుతున్నట్లు తెలిపారు. కందులు, మిర్చి, మొక్కజొన్న, పెసర్లు మినుములు, కూరగాయలు, తదితర ఆరుతడి పంటలతో కూడా రైతులకు మంచి ఆదాయం చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భరత పప్పు దినుసుల పథకం కింద సబ్సిడీకి కందులు, మినుముల విత్తనాలు అందజేస్తున్నందున జిల్లా రైతులు తమ సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి పంటకు నాలుగు నెలల పాటు మడులలో నిత్యం రెండు ఇంచుల నీళ్లు నిలువ చేయాల్సి వస్తుందని, కాబట్టి తక్కువ నీటితో పండించుకునే ఆరుతడి పంటలు సాగు చేసుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. పంటల వైవిధ్యంతోనే నేల సారవంతత కూడా పెరుగుతుందని, పంట మార్పిడి విధానాలు రైతులకు మేలు చేస్తాయని ఇప్పటికే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు తెలియజేశారన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పందిరి కూరగాయల సాగుకు పందిరి నిర్మించుకునేందుకు ఒక్కో రైతుకు రెండున్నర ఎకరాల వరకు ఐదు యూనిట్ల చొప్పున, యూనిట్ కు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందజేస్తున్నందున అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ఆయిల్ పామ్ పంటల సాగును కూడా ప్రోత్సహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్యన అంతర పంటలుగా మూడేళ్లపాటు పప్పు దినుసులు, కూరగాయలు వంటి స్వల్ప కాలిక పంటలతోనూ లబ్ధి పొందవచ్చన్నారు. పామ్ గెలలు నాలుగో సంవత్సరం నుంచి వస్తాయని, అప్పుడు సమీపంలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మంచి ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీకి మొక్కలను అందజేయడంతో పాటు బిందు సేద్య పరికరాలను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు వరి వంటి సాంప్రదాయ పంటలకు బదులుగా ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న పామ్ తోటలతో ఆర్థిక పురోగతి సాధించాలన్నారు.

## ప్రజా సేవకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి జీవితం ఆదర్శప్రాయం

**తొర్రూరు, నినాదం :**
ప్రజా సేవకు అంకితమైన హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జీవితం ఆదర్శప్రాయమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, వేట వ్యవస్థాపకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారిల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. వారి సేవలను గుర్తించిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు వారి కుటుంబానికి ఎమ్మెల్యే పదవిని అప్పగించారని అన్నారు.ఝాన్సీ రెడ్డి దిశా నిర్దేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి



నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో ఉండి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకన్న యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,జక్కా మహబూబ్ రెడ్డి,చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్, జక్కుల రాంరెడ్డి, అచ్చిరెడ్డి, వెంకటాచారి, సురేందర్ రాజు, ఇంద్రసేనారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, భూసాని రాము,గంజి దేవేందర్ రెడ్డి,దొంగరి శంకర్,వెంకట్ రెడ్డి,పింగిలి ఉష పాల్గొన్నారు.

## నిషేధిత గడ్డి ముందుకు బలి అయినా జరుపుల అక్షిత్

### - కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి.



**డోర్నకల్/మరిపెడ (నినాదం):**
నిషేధిత గడ్డిమందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన మరిపెడ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోనిబీచ్ రాజ్ పల్లి శివారు జరుపుల తండాకు చెందిన జరుపుల అక్షిత్ నిషేధితగడ్డిమందును సేవించినట్లు సమాచారం.కొన్ని రోజుల క్రితం అతడు గడ్డిమందుతాగడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగాఉండటంతో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు.అయితే చికిత్స ఫలించకశనివారం తెల్లవారుజామున జరుపుల అక్షిత్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులుతెలిపారు.అక్షజ్ ఫర్టిలైజర్ కొనుగోలు లో....జరుపుల అక్షిత్ మరిపెడలోని అక్షజ్ పురుగుమందుల దుకాణంలో నిషేధిత గడ్డిమందును కొనుగోలు చేశారు.నిషేధిత గడ్డిమందుల విక్రయాలపై అధికారులు నిఘాపెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుమతులులేకుండా,నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మందులు విక్రయించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**షాపు యజమానిపై విచారణ జరపాలి.....**
విద్యార్థి మృతికి కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్షజ్ పురుగుమందులదుకాణ యజమానిపై సమగ్ర విచారణ జరిపి,నిబంధనల ఉల్లంఘన తేలితే చట్టపరమైనచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.నిషేధిత గడ్డిమందులుమార్కెట్లోకి ఎలా వచ్చాయి,వాటిని విక్రయించేందుకు వరు అనుమతించారు అనేఅంశాలపై వ్యవసాయ,పోలీసు అధికారులు లోతుగా దర్యాప్తు చేయాలని ప్రజలువిజ్ఞప్తి చేస్తున్నారు...

## కేకే కమిటీ కాలయాపన కోసమేనా?

**-ఉద్యమకారుల ఆశలు అడియాసలేనా**
**-నిజమైన ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు**
**-మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్**



**వలిగొండ, ఆగస్టు 08 (నినాదం):** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి వేసిన కేకే కమిటీ కాలయాపన కోసమేనా అనే అనుమానం కలుగుతుందని మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడారు అని అలాంటి ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి కాలయాపన చేయకుండా ఉద్యమకారుల ఆశలు అడియాసలు కాకుండా ప్రభుత్వం దగ్గర స్పష్టమైన సమాచారం ఉన్నందున వెంటనే ఉద్యమకారులకు సముచితమైన గౌరవం దక్కాలని, ప్రభుత్వం వెంటనే అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేకే కమిటీ ఉద్యమకారులకు అందని ద్రాక్ష లాగా మారిందని ఉద్యమకారులు లేకుండా ప్రభుత్వం ఎక్కడిదని మీకు భోగభాగ్యాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఎందుకు నాన్చుతుందో అర్థం కావడం లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో కొంత మేర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారుల ఆశలను చిగురింపజేశాయని, కానీ నాన్చుడు దోరణి మంచిది కాదని ఇప్పటికి అనేక మంది ఉద్యమకారులు చనిపోయారని ఎప్పుడు ఉంటారో ఎప్పుడు పోతారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక వెబ్సైటు ఓపెన్ చేయాలని లేదా అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సరైన సమయంలో నీరు వదలక నిరంజన్ రెడ్డి పై నిందలు వేయడం మంచిది



**రేవల్లి ఆగస్టు 08 (నినాదం)**
సాగునీటి కోసం లిఫ్ట్ మోటార్ వద్దా ధర్నా చేస్తాం అంటే ఆధారాబాధారగా శనివారం నాడు నీరు విడుదల చేసి ఇప్పుడువనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కలిసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై అవక్కులు చేవాక్కులు చేయడం మంచిది కాదు శనివారం గుడిపల్లి రిసర్వాయర్ పంపుహౌస్ వద్ద మండల బి ఆర్ ఎస్ నాయకుడుశివరాం రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిమాట్లాడుతూ నిరంజన్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి గా చేసినప్పుడు కల్వకుర్తికాలువ నుండి వనపర్తి జిల్లా కు నీరు లభించే విధంగా ప్రణాళిక లు చేసారని, ఆయనకు ప్రాజెక్టు గురించి పూర్తిగా అవగాహనా ఉందని, మీరు సరి అయిన సమయంలోనీరు అందించకుండా ఇప్పుడు నీరు వదిలి అయనను విమర్శించడం కరెక్ట్ కాదుఅని.గౌరీదేవిపల్లి సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతు శ్రీశైలంప్రాజెక్టు లో 802 అడుగుల నుండి నీరు ఎత్తిపోయడానికి అవకాశం ఉన్నాదాని.,802 అడుగుల నీరు గత నెలలోనే ఉన్నాయని అప్పుడు మోటార్లు ప్రారంభం చేసిసగం సీజన్ లో నీరు విడుదల చేయడం వల్ల వరి పైరుపెట్టుకోవడానికి తీవ్ర కష్టం అవుతుందన్నారు.

## భూభారతి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**రాజ్యసభ సభ్యుడు వేము నరేందర్‌రెడ్డికి వినతి**



భీమదేవరపల్లి, ఆగస్టు 8 (నినాదం):
తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న భూభారతి ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆపరేటర్లు శనివారం గౌరవ రాజ్యసభ సభ్యుడు, ముఖ్యమంత్రి సలహాదారు వేము నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూభారతి ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సానుకూలంగా విన్న వేము నరేందర్‌రెడ్డి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆపరేటర్లు తెలిపారు.కార్యక్రమంలో మంచాల సాయిరాం, గోల్ల నాగరాజు, జి. శ్రీకాంత్‌రెడ్డి, ముత్తినేని సత్యనారాయణ, మలోతు శ్రీనివాస్, మేకల రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి విడుదలపై నిరంజన్‌రెడ్డి ఆరోపణలు అవాస్తవం

**- ఆగస్టు 1 నుంచే లిఫ్ట్‌లు ప్రారంభం.. 7న కాలువలకు సాగునీరు విడుదల**
**-మూడు పంపులతో 2,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో: కాంగ్రెస్ నేతలు**



రేవల్లి, ఆగస్టు 8 (నినాదం): రైతులకు సాగునీరు అందడం లేదని, కృష్ణానదిలో వరద నీరు వస్తున్నా ప్రభుత్వం వినియోగించుకోవడం లేదంటూ మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవమని రేవల్లి మండలకాంగ్రెస్ నాయకులు ఖండించారు. నీటిపారుదల వ్యవస్థపై పూర్తి వివరాలుతెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీసుల్తాన్‌అలీ అన్నారు. బండారాయిపాకులలో శనివారం నిర్వహించిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడారు.ఎంజీకేఎల్ఐ లిఫ్ట్-1, లిఫ్ట్-2 ద్వారాఆగస్టు 1 నుంచే నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇప్పటివరకుశ్రీశైలం నుంచి 2.7 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని చెప్పారు. ఎల్లూరు,సింగోటం రిజర్వాయర్లలో వరుసగా 0.34, 0.40 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లువివరించారు.జొన్నలబొగడ రిజర్వాయర్‌కు మూడు పంపుల ద్వారా 2,400క్యూసెక్కుల నీరు వస్తుండగా, 2,100 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 8న ప్యాకేజీ-29 కల్వకుర్తి ఎడమ కాలువకు2,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని చెప్పారు.లిఫ్ట్-3 ద్వారా ఆగస్టు 6 నుంచి నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని,గుడిపల్లిగట్టు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 0.42 టీఎంసీల నీరు ఉన్నట్లుతెలిపారు. ఆగస్టు 7 నుంచి కాలువలకు సాగునీటి విడుదల ప్రారంభమైందని, 8నగుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసినట్లుపేర్కొన్నారు.పంపులు పనిచేయడం లేదంటూ చేస్తున్న ఆరోపణలకు క్షేత్రస్థాయి గణాంకాలేసమాధానమని సుల్తాన్‌అలీ అన్నారు. నీటి ఎత్తిపోతలు, రిజర్వాయర్లలోనిల్వలు, కాలువలకు విడుదల చేస్తున్న నీటి వివరాలను వెల్లడిస్తున్నామనితెలిపారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుల ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. నీటి విడుదలపై తమ వద్ద ఉన్న క్షేత్రస్థాయి వివరాలతో చర్చకుసిద్ధంగా ఉన్నామని సుల్తాన్‌అలీ తెలిపారు.సమావేశంలో రేవల్లి మండలానికి చెందిన సర్పంచులు, ఉమ్మడి గోపాలపేటమార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.ఇది ప్రధాన పత్రిక వార్తకు సరిపోయే విధంగా ఉంచాను. కావాలంటేఇదే విషయాన్ని వే2న్యూస్‌కు సరిపోయే 4--5 లైన్ల షార్ట్ న్యూస్‌గా కూడా మార్చగలను.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకించాలి

**-10న జైల్ భరోను జయప్రదం చేద్దాం : సిఐటియు**



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 8 (నినాదం):**
కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ, రైతాంగం, వ్యవసాయ కూలీల పోరాటాలకు అండగా ఆగస్టు 10న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. శనివారం వడ్డేపల్లి మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో నిర్వహించిన సమావేశా ల్లో ఆయన పాల్గొని, జైల్ భరో కార్య క్రమానికి సంబంధించిన కరపత్రాల ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉప్పేర్ నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ విధానాల వల్ల సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గం హక్కులు, ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు.కార్మిక వర్గానికి తగిన వాటా కల్పించకుండా దేశ సంపద, సహజ వనరులను బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను ప్రభుత్వం అవలంబిస్తోందని ఆరోపించారు. విదేశీ వాణిజ్యం పేరుతో దిగుమతి సుంకాలను తగ్గించడం ద్వారా స్వదేశీ రైతాంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నారని అన్నారు.స్థానికంగా ఉపాధి కల్పించడం, వలసలను నివారించడం కోసం వామపక్షాల సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు కల్పించకుండా, వ్యవసాయ రంగాన్ని బలహీనపరుస్తూ, వ్యవసాయ కూలీల ఉపాధికి నష్టం కలిగించే ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 10న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమానికి వడ్డేపల్లి మండలం నుంచి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశాల్లో సీఐటీయూ మండల కన్వీనర్ సంజీవ రాజు, హమాలీ సంఘం అధ్యక్షుడు భీముడు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సలోమీ, మున్సిపల్ కార్మికులు అంజి, రవీందర్, రేణుక, అంగన్వాడీ కార్యకర్తలు ఫరీదా బేగం, సోమేశ్వరి, మణెమ్మ, ఆశా కార్యకర్త హసీనా తదితర వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## అంధకారంలో ఆటో కార్మికుల జీవితాలు

**-భరోసా ఇస్తామన్నారు.. బాధ్యత మరిచారు!**
**-ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారు..?**



**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం):**
తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకం ఒకవైపు మహిళలకు ఊరటనిస్తుండగా.. మరోవైపు ఆటో కార్మికుల జీవనోపాధిపై ప్రభావం చూపుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో ఆదాయం పడిపోయి, ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో, క్యాబ్, టాక్సీ డ్రైవర్ల సంక్షేమానికి పలు హామీలు ఇచ్చిందని బీఆర్ఎస్ యువ నేత జై భీమ్ రామ్మోహన్ గుర్తుచేశారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం, ప్రత్యేక ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు, మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వల్ల కలిగే ఆదాయ నష్టానికి ఉపశమన చర్యలు, పెండింగ్ చలాన్లలో రాయితీలు, లైసెన్స్ రెన్యువల్, వాహన ఫిట్‌నెస్ ప్రక్రియలను సులభతరం చేస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు.అయితే హామీలు ఇచ్చి గడువు గడుస్తున్నా వాటి అమలుపై స్పష్టత లేకపోవడంతో ఆటో కార్మికులు నిరాశకు గురవుతున్నారని అన్నారు. రోజువారీ సంపాదనపైనే ఆధారపడి జీవించే ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఎన్నికల హామీలను సత్వరమే అమలు చేసి ఆటో కార్మికుల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించాలని జై భీమ్ రామ్మోహన్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా ఎంపికైన ఎండీ ఆసిఫ్ అలీ సన్మానం



**ఆమనగల్లు, ఆగస్టు 08(నినాదం):**
కడ్తాల్ మండలంలో ఎస్సెస్సీ 1994-95 బ్యాచ్ మిత్రులు ఎండీ ఆసిఫ్ అలీ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాదారం యాదగిరి, కె. కిరణ్, కె. సుధాకర్, ఎం. రాములు, తిరుమలేష్, స్వప్న, చందన, మాధవి, నిర్మల, ఉమా తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీని శాలువాలతో సన్మానించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## కాంగ్రెస్ పట్టణ కార్యవర్గంలో కొత్త నియామకాలు





**మెట్‌పల్లి ఆగస్ట్ 8 (నినాదం):**
మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో నూతన నియామకాలు చేపట్టినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్ తెలిపారు. శనివారం జువ్వాడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నూతన నియామకాలను ప్రకటించారు. జువ్వాడి నర్సింగ్‌రావు ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శులుగా జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా నేమూరి లక్ష్మణ్‌ను నియమించినట్లు వెల్లడించారు. త్వరలోనే పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని రైసుద్దీన్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు పేరుతో ఎర్రమట్టి భూమి స్వాధీనం

**.. పట్టించుకోని అధికారులు, మౌనంగా ఆదివాసీ సంఘాలు**
**- మండల కేంద్రంలో గిరిజన హక్కులకు గండి పడుతోందా..?**



**గుండాల,ఆగస్టు 8 (నినాదం ప్రతినిధి):**
పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన మండల కేంద్రంలో గిరిజనులకు దక్కాల్సిన భూములు క్రమంగా గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గతంలో వలస వచ్చిన కొందరు గిరిజనేతరులు ఇక్కడే స్థిరపడగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వారి నివాసం కోసం ఒక్కో కుటుంబానికి గుంట లోపు భూమిని అక్రమంగా గిరిజనేతరులకు కేటాయించారు. అయితే ప్రస్తుతం ఆ స్థలం సరిపోవడం లేదనే పేరుతో ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, ఎర్రమట్టి పొక్కలను కొందరు ఆక్రమిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం మండల కేంద్రంలో అధికార పార్టీ నాయకుడు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పేరుతో తన ఇంటి వెనుక ఉన్న ఎర్రమట్టి పొక్కను ఆక్రమించి నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అధికారుల దృష్టికి వెళ్లలేదా.? వెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదా.? అనే పలు అనుమానాలకు తావిస్తోందని ఇక్కడి గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేయాల్సిన ఆదివాసీ సంఘాల నాయకులు కూడా ఈ అంశంపై స్పందించకపోవడం వెనుక ఏమైనా ఒత్తిళ్లు ఉన్నాయా? లేక కొందరితో కుమ్మక్కయ్యారా? అనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములు, ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ, ఐటీడీఏ, గ్రామపంచాయతీ అధికారులు స్పందించకపోవడమే కాకుండా, గిరిజన హక్కుల కోసం పోరాడాల్సిన ఆదివాసీ సంఘాల నాయకులు కూడా మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు విమర్శిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూ బదిలీల నియంత్రణకు ప్రత్యేక చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కారణంగా గిరిజనుల హక్కులు కాలరాస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, భూ ఆక్రమణల వెనుక ఎవరి ప్రమేయం ఉన్నా బయటపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలే శాశ్వత ఔషధం



**ఇల్లందు, ఆగస్టు 8 (నినాదం) :**
పిల్లలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఎదగడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉండాలంటే వీరికి సమృద్ధిగా తల్లిపాలు పట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య బాలింతలకు పిల్లల తల్లులకు సూచించారు. శనివారం కొత్త కాలనీలోని హమాలి బస్తీ మూడో అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు యూనిఫామ్ పలకలు మంచినీటి బాటిల్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి అందజేశారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని చంటి పిల్లల తల్లులకు బాలింతలకు గర్భిణీలకు తల్లిపాల విశిష్టత శ్రేష్టత తెలియజేశారు. పూర్వకాలం తల్లులు పిల్లలకి కనీసం మూడు సంవత్సరాలకు పైగా పాలిచ్చేవారని ఆ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేవారన్నారు. నేటితరం తల్లులు వారి శరీరాకృతులు మార్పు చెందుతాయి అన్న ఉద్దేశంతో కొన్ని నెలల వరకే పిల్లలకు పాలిచ్చి, రెడీమేడ్ ఫుడ్ కి అలవాటు చేస్తున్నారన్నారు. ఇది వారి భవిష్యత్తు ఆరోగ్య పై ప్రభావం చూపుతోందని అనారోగ్యానికి గురవుతారని, రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని దీన్ని గమనించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకి తల్లిదండ్రులు ఇచ్చే నిజమైన ఆస్తి ఆరోగ్యకరమైన జీవితమేనని,దీన్ని గుర్తించి పిల్లలకు తల్లులు, బాలింతలు,చంటి పిల్లల తల్లులు సాధ్యమైనంతవరకు కనీసం రెండేళ్లు వచ్చేంత వరకైనా పిల్లలకు తల్లిపాలను పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హమాలి అంగన్వాడి సెంటర్ 3 టీచర్ ఈసాల నాగమణి, గర్భిణీలు బాలింతలు,చంటి పిల్లల తల్లులు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**చిలుకూరు, ఆగస్టు 08(నినాదం):**
విద్యుదా ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం ఆర్లెగూడెం గ్రామంలో చోటుచేసుకుంది చిలుకూరు ఎస్సై మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం ఆర్లెగూడెం గ్రామ నివాసి గొర్రె రాంబాబు స్కూల్ వ్యాన్ డ్రైవర్, తన నివాసంలో బోరు మోటార్ స్టాటర్ లో వైర్లు కనెక్షన్ ఇస్తుండగా విద్యుత్ షాకుకు గురై మృతి చెందినట్లు కుమారుడు వంశీ ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెస్తున్నామని తెలిపారు. దీనితో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి.పార్థివ దేహాన్ని కోదాడ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం పక్షాన కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియ తెలియపరుస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు

## లింగాలలో పండగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**కల్వకుర్తి ఆగస్టు 8 (నినాదం):**
లింగాల పట్టణంలో పండగల సాయన్న విగ్రహాన్ని అదే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండగల సాయన్న సేవలు, పోరాట స్ఫూర్తిని ప్రజలకు, ముఖ్యంగా యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. లింగాలలో పండగల సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించవచ్చని పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్, అనీల్,బండారి శ్రీను, మొగులాల్ ,చశీదు, శివ,ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



**కోదాడ, ఆగస్టు 8 (నినాదం):**
ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల పోస్టర్‌ను అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో జై గౌడ జాతీయ ఉద్యమం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షుడు కేశగాని నాగేశ్వరరావుగౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘాల నాయకులు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి మట్టపల్లి నరేష్‌గౌడ్, ఉపసర్పంచి బెల్లంకొండ అంజయ్యగౌడ్, మట్టపల్లి రామకోటయ్యగౌడ్, బాలకోటయ్యగౌడ్, వెంకటాద్రిగౌడ్, వెంకన్నగౌడ్, అయితేగాని వెంకటేశ్వర్లు గౌడ్, ఉదయ్‌గౌడ్, యాదగిరిగౌడ్, సతీష్‌గౌడ్, శ్రీనుగౌడ్, ఉపేందర్‌గౌడ్, వెంకయ్యగౌడ్, సురగాలి లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల మృతికి చలించిన నాయకులు

**కుటుంబానికి ఆర్థిక చేయూత**



**అశ్వాపురం, ఆగస్టు 8(నినాదం):**
అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన దేరంగుల నాగులు అకాల మరణం చెందడంతో బీఆర్ఎస్ నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య రూ.5,000, ఇంటెలిజెన్స్ మాజీ ఎస్సై కాసరబాద శ్రీనివాస్ రూ.3,000 ఆర్థిక సాయాన్ని నాగులు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగులు అకాల మరణం కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, మర్రి మల్లారెడ్డి, దేరంగుల వెంకులు, దేరంగుల వెంకన్న, నగునూరు దుర్గాప్రసాద్, మర్రి అశోక్‌రెడ్డి, చేను శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో రిపేర్‌కు రూ.30 వేల ఆర్థిక సాయం



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 8 (నినాదం):**
పాత చీరలను సేకరించి ఆటోలో కర్నూలు పట్టణానికి తీసుకెళ్లి విక్రయిస్తూ చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కృష్ణ పిల్లిగుంట్ల అనే యువకుడికి సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ అండగా నిలిచింది. ఈయన పిల్లిగుంట్లలో కొంతకాలంగా తాత్కాలిక గుడిసెలో నివాసం ఉంటూ తన ఆటో ద్వారా పాత చీరలను సేకరించి, వాటిని కర్నూలు పట్టణంలో విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆయన తండ్రి తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా, చికిత్స కోసం సుమారు రూ.2 లక్షల వరకు అప్పు చేసి వైద్యం చేయించినప్పటికీ తండ్రి మృతి చెందారు.తండ్రి మృతి అనంతరం కృష్ణకు కూడా ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో ఆటో పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఆయన కాలు విరగడంతో కొంతకాలం ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది. ఆటో దెబ్బతినడం, కాలికి గాయం కావడంతో ఆయన చేస్తున్న చిన్న వ్యాపారం కూడా నిలిచిపోయింది.ఇటీవల కృష్ణకు బాబు జన్మించగా, పుట్టినప్పటి నుంచే అనారోగ్య సమస్యలతో ఆ శిశువు బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది.ఈ పరిస్థితుల్లో తిరిగి తన చిన్న వ్యాపారాన్ని ప్రారంభించుకోవాలనే ఉద్దేశంతో ఆటోను రిపేర్ చేయించుకునేందుకు సుమారు రూ.30 వేల అవసరమని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్‌ను కృష్ణ ఆశ్రయించాడు.

# నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి

**-ఏసీపీ ప్రకాష్ యాదవ్**
**-3వ టౌన్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం) :**
నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వారి కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ ప్రకాష్ యాదవ్ సూచించారు. నగరంలోని 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. బుధవారం సాయంత్రం కాలనీలో 3వ టౌన్ ఎస్సై హరిబాబు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలు గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువత భద్రతకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్, సైబర్ క్రైమ్, బాలలపై నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ సమస్యలను ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బీట్ పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, కాలనీలోని ఇంటి యజమానులు, కిరాయిదారుల వివరాలను పోలీసులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొత్తగా వచ్చిన వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కాలనీలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నివారణకు సహకరించినట్లవుతరన్నారు. మహిళలకు ఉమెన్స్ హెల్ప్ డెస్క్, షీ టీమ్స్ సేవల గురించి వివరించారు. పిల్లల భద్రత, పోక్సో యాక్ట్ గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఓటీపీ , యూపీఐ , బ్యాంకింగ్, ఇతర సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, డ్రంక్ డ్రైవింగ్ నివారణ, ఇతర ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ఒంటరిగా నివసించే వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేసుకుని, వాటి పరిష్కారానికి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖ అందించే సేవలు, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం, వారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.